

'చంపేస్తాం, నరికేస్తాం, అంతుచూస్తాం'భాషతో రాజకీయాలు చేయడం వైసీపీకి అలవాటుగా మారింది. అధికారం కోసం ఎంతటి దారుణానికైనా ఒడిగట్టేలా వారి తీరు ఉంది. రాజకీయ పార్టీలు ప్రజలకు మేలు చేస్తామని చెప్పాలి. మేము వస్తే ఉన్నవి పడగొడతాం, పనులు ఆపేస్తాం, యువతను చెడగొడతాం అన్నట్లుగా వైసీపీ వ్యవహరిస్తోంది.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**


శనివారం 18.04.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 361 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్ ద్రోహం

- **కాంగ్రెస్ కూటమి అడ్డగింతతో లోక్‌సభలో వీగిపోయిన సవరణ బిల్లు**
- **మూడింట రెండొంతుల మెజార్టీ సాధించలేకపోయిన అధికార కూటమి ఎన్డీఏ**
- **బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు**
- **ఓటింగ్ లో పాల్గొన్న 528 మంది**
- **ప్రదాని మోదీ, హోం మంత్రి అమిత్ షా శ్రమ వృధా**
- **మిగిలిన రెండు బిల్లులను ఉపసంహరించుకున్న కేంద్రం**
- **మహిళా బిల్లు ఓడిపోవడంతో భగ్గుమన్న బిజెపి సభ్యులు - పార్లమెంట్ వెలుపల ధర్నా**

**న్యూఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) :** మహిళా రిజర్వేషన్లను ముందస్తుగా అమలు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన డీలిమిటేషన్, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన మూడింట రెండు వంతుల మద్దతు రాకపోవడంతో బిల్లు ఆమోదం పొందలేదు. దీంతో మహిళా రిజర్వేషన్ల అమలు వేగవంతం చేసే కేంద్ర ప్రయత్నాలకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి.

లోక్‌సభకు గురువారం మొత్తం 528 మంది సభ్యులు హాజరై డివిజన్ ఓటింగ్‌లో పాల్గొన్నారు. వీరిలో 298 మంది బిల్లుకు అనుకూలంగా, 230 మంది వ్యతిరేకంగా ఓటేశారు. అయితే రాజ్యాంగ సవరణ బిల్లుకు 352 ఓట్లు అవసరం కావడంతో 54 ఓట్ల తేడాతో బిల్లు తిరస్కరణకు గురైంది. దీనిని స్పీకర్ రాఎ దీఱతీశ్రీఖ అధికారికంగా ప్రకటించారు.

ఇక మిగిలిన రెండు బిల్లులు-యూటీ చట్టాల సవరణ, డీలిమిటేషన్‌కు సంబంధించిన ప్రతిపాదనలను కూడా కేంద్రం ఉపసంహరించుకుంది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఖఱతీవఅ =ఱయఱయబ వెల్లడించారు.

**మహిళా కోటాకు ముందస్తు అమలే లక్ష్యం :** కేంద్రం ఇప్పటికే 2023లో 106వ రాజ్యాంగ సవరణ చట్టం-'నారీ శక్తి వందన్ అధినియం' ద్వారా మహిళా రిజర్వేషన్‌కు పార్లమెంట్‌లో ఏకగ్రీవ ఆమోదం పొందింది. అయితే ఆ చట్టం అమలు తదుపరి జనగణన, అనంతర డీలిమిటేషన్ తర్వాత మాత్రమే జరగాలనే నిబంధన ఉండటంతో 2029 లేదా ఆ తర్వాతే అమలులోకి వచ్చే అవకాశం ఉంది.

ఈ జాప్యాన్ని తగ్గించేందుకు లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 సీట్లను 850కు పెంచి, ఎస్సీ, ఎస్టీ, సాధారణ స్థానాలకు భంగం కలగకుండా మహిళలకు ప్రత్యేకంగా కోటా అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్రం 131వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చింది.

**21 గంటలపాటు వాదోపవాదాలు :** ఈ బిల్లులపై మూడు రోజులపాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించగా, 16వ తేదీన బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. మొత్తం 21 గంటలపాటు అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర చర్చలు జరిగాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

ప్రతిపక్షాలు ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని అభ్యంతరం వ్యక్తం చేశాయి. కులగణన అనంతరం మాత్రమే డీలిమిటేషన్ చేపట్టాలని, అప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని వాదించాయి.

**50 శాతం సీట్లు పెంచుతాం : అమిత్ షా :** డీలిమిటేషన్‌ను వ్యతిరేకించడం అంటే ఎస్సీ, ఎస్టీ స్థానాల పెరుగుదలను కూడా వ్యతిరేకించినట్టేనని అమిత్ షా స్పష్టం చేశారు. అన్ని రాష్ట్రాల్లో కనీసం 50 శాతం సీట్లు పెంచుతామని, ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని చెప్పారు.

"బిల్లులో 50 శాతం అన్న పదం స్పష్టంగా లేకపోతే గంట సమయం ఇవ్వండి... అధికారిక సవరణ చేసి చేర్చుతాం" అని ఆయన ప్రకటించారు. దేశాన్ని ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజించవద్దని, అన్ని రాష్ట్రాలకు సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు.







## స్వచ్ఛాంధ్ర సాకారానికి పటిష్ట కార్యాచరణ

- **100 శాతం చెత్త సేకరణ, ప్రాసెసింగ్ జరగాలి**
- **మున్సిపాలిటీల్లో కొత్తగా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం**
- **పార్కులుగా గ్రామీణ, పట్టణ సరిహద్దు డంపింగ్ యార్డులు**
- **'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
- **స్వచ్ఛాంధ్ర ర్యాంకుల్లో విశాఖ జిల్లాకు మొదటి స్థానం... చివరన నిలిచి ఏఎస్ఆర్ జిల్లా**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** స్వచ్ఛాంధ్ర సాకారం కావడానికి నిర్దేశించుకున్న లక్ష్యాలు నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. లక్ష్యాలు చేరుకోవడంలో విఫలమైతే... కారణాలు అన్వేషించి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఈ ఏడాది మార్చి 31 వరకు రూపొందించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాంకులను అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. విశాఖపట్నం, విజయనగరం, గుంటూరు జిల్లాలు స్వచ్ఛాంధ్రలో మొదటి మూడు స్థానాల్లో ఉండగా... శ్రీ సత్యసాయి, పార్వతీపురం మన్యం, ఏఎస్ఆర్ జిల్లాలు చివరి మూడు స్థానాల్లో ఉన్నట్టు తెలిపారు. ఇందులో విశాఖ జిల్లాకు 92 శాతం, విజయనగరం, గుంటూరు జిల్లాలకు 85 శాతం మార్కులు వచ్చాయి. అట్టడుగున ఉన్న ఏఎస్ఆర్ జిల్లాకు కేవలం 53 శాతం మార్కులు మాత్రమే వచ్చాయి. డోర్ టు డోర్ కలెక్షన్, తడి చెత్త-పొడి చెత్త వేరు చేయడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఓడీఎఫ్ ప్లస్ మోడల్ వంటివి ర్యాంకులకు ప్రాతిపదికగా తీసుకున్నట్టు చెప్పారు.. అయితే ఇకపై జిల్లాలకు స్వచ్ఛాంధ్ర ర్యాంకులు థర్డ్ పార్టీ ఇచ్చేలా చూడాలని సీఎం సూచించారు.

**జూన్ కల్లా 100 శాతం చెత్త క్లియర్ :** మున్సిపాలిటీల్లో అవసరమైన చోట కొత్తగా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే నిర్ణీత పరిధిలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. గతంలో వ్యర్థాలతో నిండిపోయిన డంపింగ్ యార్డుల్లో... ప్రస్తుతం చెత్త క్లియర్ చేయడంతో పాటు ఆయా స్థలాలను పచ్చదనంతో నింపేలా చూడాలన్నారు. గ్రామాలు, పట్టణానికి సమీపంలో ఉన్న డంపింగ్ కేంద్రాలను ముందుగా పార్కులుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. 2024 జూన్ నుంచి నేటి వరకు పట్టణాల్లో 153 లక్షల టన్నుల చెత్తకు గాను, 114 లక్షల టన్నుల చెత్త తొలగించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ జూన్ కల్లా 100 శాతం క్లియర్ చేయాలని సీఎం ఆదేశించారు. మిగతా 2లో...

### మహిళా సాధికారితపై

## కాంగ్రెస్ నయవంచన



- **మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదు**
- **ఏపీ బీజేపీ అధ్యక్షులు పీవీయన్ మాధవ్ హెచ్చరిక**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ తప్పకుండా రాజకీయ మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు పీవీయన్ మాధవ్ హెచ్చరించారు. భారత పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల విభజనకు సంబంధించిన బిల్లులపై జరిగిన ఓటింగ్‌లో కాంగ్రెస్ సభ్యులు వ్యతిరేకంగా వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.

అమరావతిలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన, మహిళా సాధికారతకు దోహదపడే ఈ కీలక బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించడం 2లో...

### మహిళలకు కాంగ్రెస్ దగా...

## ప్రజాస్వామ్యానికి 'బ్లాక్ డే'

- **డీలిమిటేషన్ బిల్లులు వ్యతిరేకించడమంటే ఎస్సీ ఎస్టీల అభివృద్ధిని అడ్డుకోవడమే**
- **బీజేపీ జాతీయ నాయకుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపాటు**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** చట్ట సభల్లో 33% మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించడమంటే దేశ భవిష్యత్తును అడ్డుకోవడమేనని భాజపా జాతీయ నాయకుడు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. 'ప్రజాస్వామ్యంలో ఇదోక చీకటి రోజు. అధికారంలో ఉన్నప్పుడు బిల్లును కాంగ్రెస్ ముందుకు సాగనివ్వలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా వ్యతిరేకించింది. ఇదీ కాంగ్రెస్ అండ్ కంపెనీ మార్క్ మహిళా బిల్లును వ్యతిరేకించడం అంటే అక్కా చెల్లెళ్లకు అధికారం దక్కకుండా అడ్డుకోవడమే వారి హక్కులు హరించడమే. విపక్షాన్ని మహిళా లోకం, దేశ ప్రజలు క్షమించరు. రాజకీయాల్లోనికి సాధార ణ కుటుంబాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు రాకుండా కాంగ్రెస్ అడ్డుకుంది.

**2023 ప్రకారం డీలిమిటేషన్ చేస్తే దక్షిణాదిన' స్థానాలు 'తగ్గుతాయి :** అలాగే డీలిమిటేషన్ను వ్యతిరేకించడమంటే. ఎస్సీ, ఎస్టీల రాజకీయ అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుంది. మిగతా 2లో...



## భారతీయ మహిళలకు కాంగ్రెస్ ద్రోహం

- **మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై అమిత్ షా ఆగ్రహం**

**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన కీలక బిల్లులు వీగిపోవడంపై కేంద్ర హోంమంత్రిూాఎత్ాష్ముష్ట ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు కలిసి మహిళా సాధికారతకు సంబంధించిన ఈ బిల్లును ఓడించాయని మండిపడ్డారు.

మహిళా సాధికారతను బలోపేతం చేసే బిల్లును అడ్డుకుని, దాన్ని ఒక విజయంగా ప్రతిపక్షాలు సంబరంగా జరుపుకోవడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఇలా చేయడం ఇదే తొలిసారి కాదు. ప్రతిసారీ దేశాభివృద్ధి, మహిళా సాధికారత వంటి కీలక అంశాల విషయంలో ఇదే వైఖరిని ప్రదర్శిస్తున్నాయి" అని విమర్శించారు. దేశాభివృద్ధి, మహిళల హక్కులు, సాధికారత వంటి అంశాలపై కాంగ్రెస్‌కు ఏమాత్రం ఆసక్తి లేదని అమిత్ షా ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా తమ హక్కుల కోసం పోరాడుతున్న భారతీయ మహిళలకు ఈ పార్టీలన్నీ కలిసి ద్రోహం చేశాయని దుయ్యబట్టారు. మిగతా 2లో...

## డిజిటల్ జనగణన అద్భుతం

- **స్వయంగా వివరాలు నమోదు చేసుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** దేశ చరిత్రలోనే తొలిసారిగా నిర్వహిస్తున్న డిజిటల్ జనగణన ఆధునిక భారత్ వైపు వేస్తున్న ఒక చారిత్రక అడుగు అని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ అభివర్ణించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టమైన 'జాతీయ జనగణన-2027'లో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఖచ్చితమైన సమాచారమే అభివృద్ధికి ప్రాణవాయువు వంటిదని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా, సమర్థవంతమైన ప్రభుత్వ విధానాలు రూపొందాలన్నా క్షేత్రస్థాయి గణాంకాలు అత్యంత కీలకమని తెలిపారు.

రాష్ట్రంలోని లింగ నిష్పత్తి, అక్షరాస్యత వంటి సామాజిక అంశాలను విశ్లేషించడానికి ఈ డేటా పునాదిగా నిలుస్తుందని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సెల్ఫ్-ఎన్యుమరేషన్'న దుపాయాన్ని వినియోగించుకుంటూ, గవర్నర్ వంవఅ-ంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ ప్రక్రియ అత్యంత సులభంగా, పారదర్శకంగా ఉందని పేర్కొన్నారు.

సాంకేతికత ద్వారా పౌరులు తమ బాధ్యతను వేగంగా పూర్తి చేసే అవకాశం ఉందని తెలిపారు. 'వికసిత భారత్ - వికసిత ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని గవర్నర్ ఆకాంక్షించారు. వివరాల సేకరణ కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి, వాస్తవ సమాచారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో...

## పకడ్బందీగా హజ్ ఏర్పాట్లు



- **నేడు,రేపు హజ్ కు బయలుదేరుతున్న రాష్ట్ర యాత్రికులు**
- **గన్నవరం నుంచి రెండు దఫాల్లో బయలుదేరనున్న 333 మంది**
- **పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
- **ఏర్పాట్లను పరిశీలించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**
- **విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లి వచ్చే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి ఈనెల 18, 19 తేదీల్లో రెండు దఫాలుగా ఆంధ్రప్రదేశ్ హజ్ ప్రయాణికులు మక్కా యాత్రకు బయలుదేరనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి హజ్ యాత్రకు బయలుదేరుతున్న యాత్రికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. మిగతా 2లో...

## హార్మూజ్ ఓపెన్.. నౌకల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్!

**ఇంటర్నేషనల్ డెస్క్(జర్నలిస్ట్ ఫైల్) :** పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచినట్లు ఇరాన్ ప్రకటించింది. అన్ని వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతించనున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు. లెబనాన్‌తో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఇరాన్ నుంచి ఈ ప్రకటన వెలువడింది. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హార్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగనున్నాయని తెలిపారు. ఇరాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.




**పడిపోయిన ముడిచమురు ధరలు :** ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్ల పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

ఇరాన్ ప్రకటనతో అమెరికా స్టాక్ మార్కెట్ దూసుకెళ్తోంది. డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ సూచీ 1 శాతం పెరగ్గా.. ఎస్అండ్‌పీ 500 సూచీ 0.7 శాతం పుంజుకొంది. నాస్‌డాక్ కాంపోజిట్ ఒక శాతం మేర లాభపడింది. భారత్ స్టాక్ మార్కెట్‌ను ప్రతిఫలించే గిఫ్ట్ నిఫ్టీ (ఫ్యూచర్స్) సైతం దాదాపు 300 పాయింట్లు మేర లాభంతో 24,700 పాయింట్ల ఎగువన ట్రేడవుతోంది.

## మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్ ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందితే రాజ్యసభలో ప్రవేశపెట్టాల్సి ఉండేది. అయితే మొదటి దశలోనే వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్లను ముందుగానే అమలు చేసే ప్రయత్నానికి ప్రస్తుతం ఫుల్‌స్టాప్ పడినట్టయింది. తదుపరి కార్యాచరణపై కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

# మహిళా సాధికారితపై కాంగ్రెస్ నయవంచన



(మొదటి పేజీ తరువాయి)

ద్వారా ఆ పార్టీ అసలు వైఖరి బయటపడిందన్నారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు ఈ బిల్లు అత్యంత అవసరమని పేర్కొన్నారు.

దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు కీలక సంస్కరణగా నిలుస్తుందని పీవీయన్ మాధవ్ తెలిపారు. ఈ బిల్లు అమలుతో గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహిళల నాయకత్వం మరింత బలపడుతుందని అన్నారు.

మహిళా సాధికారతపై మాటల్లో మాత్రమే కట్టుబడి ఉన్న కాంగ్రెస్, కార్యరూపంలో మాత్రం వెనుకడుగు వేస్తోందని ఆయన ఆరోపించారు. మహిళల హక్కులను పరిరక్షించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోందని, మహిళా రిజర్వేషన్ బిల్లు వాటిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

మహిళా సాధికారత కోసం భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని, ఈ బిల్లుకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పీవీయన్ మాధవ్ తెలిపారు.

## భారతీయ మహిళలకు కాంగ్రెస్ ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలను ఇలా మోసం చేసిన ప్రతిపక్షాలకు 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళా లోకం తగిన గుణపాఠం చెబుతుందని ఆయన స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన పార్టీలకు దేశ మహిళలే రాజకీయంగా సమాధానం ఇస్తారని హెచ్చరించారు.

# మహిళలకు కాంగ్రెస్ దగా... ప్రజాస్వామ్యానికి 'బ్లాక్ డే'

(మొదటి పేజీ తరువాయి)

లండన్లో లక్ష, ఫ్రాన్స్లో 1.1 లక్షలు, జర్మనీలో 1.1, కెనడాలో 1.2, ఆస్ట్రేలియాలో 1.7 లక్షలు, జపాన్లో 2.7, యూఎస్లో 7.7 లక్షలకు ఒకరు చొప్పున లోక్ సభ సభ్యుడు ఉన్నారు. మనదేశంలో గరిష్టంగా 27 లక్షలకు ఒక లోక్ సభ సభ్యుడు ఉన్నారు. డీలిమిటేషను 2023 లెక్కల ప్రకారం చేస్తే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న స్థానాలు కూడా తగ్గుతాయి. 2026 లో డిలిమిటేషన్ చేయాల్సి ఉంది. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోగా విపక్షాలు అడ్డుకోవడం అవివేకం. దారుణం" అని మంత్రి సత్యకుమార్ శుక్రవారం రాత్రి జారీచేసిన ప్రకటనలో దుయ్యబట్టారు.

# డిజిటల్ జనగణన అద్భుతం



(మొదటి పేజీ తరువాయి)

ఏ ఒక్క వర్గం కూడా అభివృద్ధి ఫలాలకు దూరం కాకూడదనే లక్ష్యంతో జరుగుతున్న ఈ బృహత్తర కార్యాన్ని విజయవంతం చేయాలని గవర్నర్ ఎస్. అబ్దుల్‌నజీర్ కోరారు.

34 అంశాలను స్వయంగా నమోదు : జాతీయ జనగణన 2027లో భాగంగా తొలిసారి డిజిటల్ స్వీయ గణన విధానం ప్రారంభమైందని, దీని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు జి.లక్షీశ తెలిపారు. ప్రజలు https://se.census.gov.in పోర్టల్ ద్వారా ఇంటి వివరాలు, సౌకర్యాలు వంటి 34 అంశాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఈనెల 30 వరకు జరిగే ఈ ప్రక్రియలో అంతా భాగస్వాములు కావాలని కోరారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ వల్ల ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చే వరకు వేచి చూడాల్సిన అవసరం లేదని వీలైన సమయంలో, ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్ ద్వారా వివరాలను త్వరగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేయడం వల్ల తప్పులు దొర్లే అవకాశం ఉండదని పేర్లు, వయసు, వృత్తి వంటి అంశాల్లో ఖచ్చితత్వం ఉంటుందన్నారు. వ్యక్తిగత వివరాలను నేరుగా ప్రభుత్వ పోర్టల్‌లో భద్రపరచవచ్చని, మధ్యవర్తుల ప్రమేయం ఉండదు కాబట్టి సమాచారం సురక్షితంగా ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన తర్వాత, ఎన్యుమరేటర్ భౌతికంగా ఇంటికి వచ్చినప్పుడు కేవలం ఆ డేటాను ధ్రువీకరిస్తే సరిపోతుందని దీనివల్ల ప్రక్రియ చాలా వేగంగా పూర్తవుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు జి. లక్షీశ తెలిపారు.

క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా, వసతుల గణన : జనగణన-2027లో భాగంగా మొదటిదశ కింద నిన్న(గురువారం) నుంచి ఇళ్ల లెక్కింపు, వాటిలో వసతుల గణన ప్రారంభం అయ్యింది. ఈసారి డిజిటల్‌గా నిర్వహిస్తుండటంతోపాటు, స్వీయగణన సదుపాయం కల్పించారు. ఏప్రిల్ నుంచి ఈనెల 30 వరకు 15 రోజులపాటు స్వీయగణనకు అవకాశం ఉంటుంది. తర్వాత మే 1 నుంచి 30 వరకు ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా, వసతుల గణన చేపట్టనున్నట్లు ఏపీ జనగణన అధికారి జె. నివాస్ స్పష్టం చేశారు.

స్వీయగణనలో ప్రజలు పోర్టల్ ద్వారా తమ మొబైల్ నంబరుతో లాగిన్ అయి, గృహాన్ని జియో-ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయొచ్చు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక స్వీయగణన ఐడీ జనరేట్ అవుతుంది. దానిని తర్వాత పరిశీలనకు వచ్చే ఎన్యుమరేటర్‌కు అందజేసి, ధ్రువీకరించుకోవాలి. స్వీయగణన ఐచ్ఛికమే. అక్కడ నమోదు చేయకపోయినా, ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు తెలియజేస్తే చాలు.

# స్వచ్ఛాంధ్ర సాకారానికి పటిష్ట కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)



గ్రామాల్లో పేరుకు పోయిన 10 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, ఇంటింటికీ చెత్త సేకరణ, చెత్త ప్రాసెసింగ్ కూడా 100 శాతం జరగాలన్నారు. కంపోస్ట్ మార్కెటింగ్ చేసేందుకు మార్క్‌ఫెడ్‌కు సమన్వయ బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. మ్యాజిక్ డ్రెయిన్లకు అనుసంధానంగా కమ్యూనిటీ సోక్ పిట్స్ తీసుకురావడం ద్వారా మురుగునీటి సమస్య పరిష్కారం కావడంతో పాటు, భూగర్భ జలాలు పెరిగేందుకు దోహద పడుతుందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు, నెట్ జీరో, గ్రీనరీ పెంపు, క్లీన్-హైజీన్ కిచెన్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. గాలి నాణ్యత పర్యవేక్షణకు ప్రస్తుతమున్న 83 ప్రాంతాలతో పాటు, అదనంగా 53 మాన్యువల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు.

**డిసెంబర్ కల్లా గోబర్ ధన్ ప్లాంట్లు సిద్ధం :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు, ఈ వేస్ట్ కలెక్షన్‌కు సంబంధించి అమలు చేస్తున్న విధానాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నామని, గోబర్ ధన్ యూనిట్లు, గ్రీన్ షాప్స్ ద్వారా చెత్తను ఆదాయంగా మారుస్తున్నామని అధికారులు తెలిపారు. మురుగు నీటి నిర్వహణలో కూడా సమూల మార్పులు తెస్తున్నామని... గ్రే వాటర్, బ్లాక్ వాటర్ నిర్వహణకు భారీ ప్రాజెక్టులు చేపట్టినట్టు వివరించారు. పొడి చెత్తను సేకరించే గ్రీన్ షాపులకు స్వచ్ఛ రథం ఏజెన్సీ నుంచి, పంచాయతీ నుంచి సాయం అందించేలా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ కల్లా గోబర్ ధన్ ప్లాంట్లు సిద్ధం అవుతాయని వెల్లడించారు. అలాగే 'స్వచ్ఛ పథం' పేరుతో గ్రామీణ రోడ్ల శుభ్రత కోసం ప్రత్యేక వాహనాలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

**590 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులు :** 10 జిల్లాల్లో 590 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులు అభివృద్ధి చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. పట్టణాల్లో 2024-2026 మధ్య గ్రీన్ స్పేస్ పార్కులు 57 అభివృద్ధి చేసినట్టు వివరించారు. మరో 284 గ్రీన్ స్పేస్ పార్కులు, 100 స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని అధికారులు తెలపగా, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సూచించారు. గ్రామాల్లో మురుగునీటి నిర్వహణకు సోక్ పిట్స్, కిచెన్ గార్డెన్స్, మ్యాజిక్ డ్రెయిన్స్ వంటి విధానాలు అవలంభిస్తున్నామని, ఈ ఏడాది డిసెంబర్ కల్లా... 7.14 లక్షల కిచెన్ గార్డెన్స్, 1 లక్ష సోక్ పిట్స్, 8,000 కమ్యూనిటీ సోక్ పిట్స్, 100 కి.మీ. మ్యాజిక్ డ్రైన్స్ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా అన్ని గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్‌గా నిలపాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతంగా ఉన్న గ్రీన్ కవర్‌ను... 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సమీక్షలో మంత్రి నారాయణ, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఎంఏయూడీ కమిషనర్ సంపత్ కుమార్, పంచాయతీరాజ్ శాక డైరెక్టర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. శ్రీనివాస్ కు ఘన వీడ్కోలు.



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ కు హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఫుల్ బెంచ్ ఘన వీడ్కోలు పలికారు. హైకోర్టు న్యాయమూర్తి వి.జస్టిస్ శ్రీనివాస్ పదవీ విరమణ చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకుని వీడ్కోలు కార్యక్రమం హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జస్టిస్ వి. శ్రీనివాస్ నిబద్ధత కలిగిన న్యాయమూర్తని కొనియాడారు. జస్టిస్ వి. శ్రీనివాస్ కృష్ణాజిల్లా తిరువూరులో లక్ష్మణరావు, సుశీలాకుమారి దంపతులకు ఏప్రిల్ 18, 1964లో జన్మించారని, 1988వ సంవత్సరంలో నూజివీడు బార్ కౌన్సిల్ సభ్యుడిగా, న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారని తెలిపారు. ఆగస్టు 4, 2022న హై కోర్టు న్యాయమూర్తిగా నియమకం అయ్యారని తెలిపారు. జస్టిస్ వి. శ్రీనివాస్ తన పదవీ కాలంలో అనేక కీలకమైన తీర్పులను వెలువరించారని, న్యాయ వ్యవస్థకు విశేష సేవలు అందించారని కొనియాడారు. జస్టిస్ వి. శ్రీనివాస్ జిల్లా మరియు సెషన్స్ జడ్జీగా, రిజిస్ట్రార్ గా వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. పదవీ విరమణ అనంతరం జస్టిస్ వి. శ్రీనివాస్ శేషజీవితం ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నానని ప్రధాన న్యాయమర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. అనంతరం అడిషినల్ సోలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభునాథ్ వాసిరెడ్డి లు జస్టిస్ వి.శ్రీనివాస్ కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ తమ అనుభవాలను పంచుకున్నారు.

పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన విద్యార్థి దశ నుండి న్యాయవాదిగా, న్యాయమూర్తిగా ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ప్రతి దశలోనూ ఉత్తమ సలహాలు అందించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. లక్ష్మీనారాయణ, న్యాయ వాదులు జస్టిస్ వి. శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆమోదం పొందాలని కోరుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళల ప్రత్యేక పూజలు

- **తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశానుసారం బృందావన గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రార్థనలు**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :**తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు & గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశానుసారం, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆమోదం పొందాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ తెలుగు మహిళలు బృందావన గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు ఒక చారిత్రాత్మక నిర్ణయం అని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళలకు రాజకీయ ప్రాధాన్యం పెరుగుతుందని, వారి స్వరానికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ఇది మహిళల రాజకీయ హక్కులను పరిరక్షించడమే కాకుండా సమానత్వానికి దారి తీసే కీలక అడుగు అని అభిప్రాయపడ్డారు.

మహిళలు అధికారంలో భాగస్వామ్యమైతే ఆరోగ్యం, విద్య, భద్రత, కుటుంబ సంక్షేమం వంటి అంశాలకు మరింత ప్రాధాన్యం లభిస్తుందని చెప్పారు. మహిళల పాలనలో పారదర్శకత పెరిగి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. ఈ బిల్లు ద్వారా సమాజంలో సమతుల్యత పెరిగి మహిళా సాధికారత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. 1996లోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఎన్నో ఏళ్ల తర్వాత ఆమోద దశకు చేరుకోవడం ఆనందకరమని పేర్కొంటూ, ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో మహిళల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సాధికారతకు పునాది వేసిన నందమూరి తారక రామారావు గారు మహిళలకు ఆస్తి హక్కుల్లో సమానత్వం కల్పించారని గుర్తు చేశారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు గారు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించారని, నారా లోకేష్ గారు మహిళా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మహిళలకు గౌరవం, భద్రత, ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభించాయని పేర్కొన్నారు. స్త్రీ శక్తి, దీపం, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా మహిళలను ప్రోత్సహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని శివలీల, పంచుమర్తి కల్పన, నంది సరస్వతి, చెంబేటి మణికుమారీ, మానం పద్మ శ్రీ, షేక్ కరిమూన్ , లక్ష్మీ ప్రసన్న, నాగూరా, గుర్రం మల్లీశ్వరి,కడియాల శ్రీదేవి,కోటేశ్వరమ్మ, వకుళా దేవి, బాల కోటమ్మ, శోభా రాణి,రామ లక్ష్మీ, సీత, దర్శనపు విజయమ్మ,శివ జ్యోతి, పేరం అనిత, నాగరాణి, జయలక్ష్మి, నాగ లక్ష్మీ,మీనాక్షి, కామాక్షి,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ఇండియా గేమింగ్ షో



**చెన్నై (జర్నలిస్ట్ ఫైల్) :** చెన్నై ట్రేడ్ సెంటర్‌లో సీఐఐ, ఐడీజీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా గేమింగ్ షో 6వ ఎడిషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గేమింగ్, ఈ-స్పోర్ట్స్ పరిశ్రమకు సంబంధించిన ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఆధునిక సాంకేతికతలు, కొత్త ట్రెండ్స్‌పై ఆసక్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో దేశ విదేశాల ప్రతినిధులతో కలిసి పాల్గొని ప్రసంగిస్తూ, గేమింగ్ రంగం యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నదని, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐడీజీఎస్ అధ్యక్షులు రాజన్ నవానీ, వైస్ ప్రెసిడెంట్ సీన్ సోన్ ను మంత్రి అభినందించారు. అలాగే ఐడీజీఎస్ సెక్రటేరియట్ సభ్యులు సుభాష్ సర్పు, మధురిమ మణియర సపాల్గొన్నారు .

గేమింగ్ రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు మరింత దోహదం చేస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళా సాధికారతను కబళించిన కాంగ్రెస్

- **బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం భారత ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచిందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేసే కీలక బిల్లును కాంగ్రెస్ కూటమి అడ్డుకోవడం మహిళల పట్ల చేసిన ఘోర అన్యాయమని మండిపడ్డారు.

శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 17 దేశంలోని ప్రతి తల్లి, అక్క, చెల్లి, కుమార్తెకు అవమానకర దినమని అన్నారు. మహిళా సాధికారతపై పెద్ద పెద్ద మాటలు చెప్పే కాంగ్రెస్, ఆచరణలో మాత్రం మహిళల హక్కులను అడ్డుకుంటోందని ఆరోపించారు.

"మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ కాలకూట విషం కక్కింది. మహిళల హక్కులను కబళించడం రాజకీయ పాపం. దేశంలోని మహిళలందరినీ ఓడించినందుకు కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు" అని తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే మహిళా వ్యతిరేక విధానాలతోనే ముందుకెళ్తోందని, మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పార్టీలన్నీ కుటుంబ పాలనకు అలవాటు పడినవేనని అన్నారు. సాధారణ మహిళలకు చట్టసభల్లో స్థానం కల్పించాలన్న సంకల్పాన్ని ఓర్వలేకే ఈ బిల్లును అడ్డుకున్నారని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్, ఇండీ కూటమి నేతలు మహిళా ద్రోహులేనని ఆరోపించిన ఆయన, అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి చివరకు మోసం చేశారని విమర్శించారు.

దేశ ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నోసార్లు తిరస్కరించినా ఆ పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. త్వరలోనే దేశ మహిళలు కాంగ్రెస్ కూటమికి తగిన రాజకీయ సమాధానం ఇస్తారని, మహిళా శక్తి ఏంటో చూపిస్తారని స్పష్టం చేశారు.

పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ కూటములను ఓడించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని వల్లూరు జయప్రకాష్ నారాయణ పిలుపునిచ్చారు.

# పకడ్బందీగా హజ్ ఏర్పాట్లు



(మొదటి పేజీ తరువాయి)

ఒకరోజు ముందుగానే విజయవాడకు చేరుకునే యాత్రికులందరికీ పురుషులు, మహిళలకు వేరువేరుగా వసతి ఏర్పాట్లు, భోజన సౌకర్యం తదితర ఏర్పాట్లను మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో హజ్ కమిటీ పూర్తి చేసింది. శుక్రవారం విమానాశ్రయం వద్ద ఎస్ఎం కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన విడిది ఏర్పాట్లను న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరిశీలించారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ భాషా, సీఈఓ గౌస్ పీర్ లు హజ్ యాత్రికులకు ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన వసతులు, ఇతర మౌలిక సదుపాయాల గురించి మంత్రి ఫరూక్ కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఏపీ నుంచి ప్రస్తుత ఏడాది 2000 మంది యాత్రికులు హజ్ కు బయలుదేరుతున్నారని పేర్కొన్నారు. గన్నవరం నుంచి ఈనెల 18వ తేదీన మొదటి దశలో 156 మంది, 19వ తేదీన రెండవ దశలో 177 మంది హజ్ కు బయలుదేరుతున్నారని తెలిపారు. మిగిలినవారు హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి హజ్ కు బయలుదేరుతారని అన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ కి వెళ్లి వచ్చే వారందరికీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. లక్ష ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. గన్నవరం నుంచి బయలుదేరుతున్న వారందరికీ పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వసతి, భోజన సౌకర్యం, పురుషులు, మహిళలకు వేరువేరుగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో హజ్ కమిటీ యాత్రికులందరికీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఇక్కడే ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రార్థనాలయంలో జుమ్మా నమాజులో మంత్రి పాల్గొని ఆ తరువాత యాత్రికులతో కలిసి భోంచేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూఖ్ షుబ్లీ, మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ మౌలానా, షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ముక్తియార్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రవైద్యశిబిరానికి విశేష స్పందన

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** శరీరంలో ఉండే అవయవాలన్నిటిలో కన్ను ప్రధానమైనదని, కంటి సమస్యలు ఏవయసువారికైనా ప్రధాన సమస్య అని, ఉచిత నేత్రవైద్య శిబిరం ప్రారంభ సందర్భంగా ఇస్కఫ్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ బొల్లిముంత కృష్ణ అన్నారు.

స్థానిక నందుల పేటలోని కవిరాజ పార్కులోని, సీనియర్ సిటీజన్స్ సమావేశపు హాలులొ శుక్రవారం, డాక్టర్ అగర్వాల్ నేత్ర వైద్యశాల వారిచే ఉచిత నేత్ర వైద్యపరీక్షలు, ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం, సాయిమంగా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త నిర్వాహణలో రెండు రోజుల, ఉచిత నైత్ర వైద్య పరీక్షలకు తొలి రోజు మంచి స్పందన లభించింది. తెనాలి, పరిసర ప్రాంతాల నుండి వచ్చిన వృద్ధులు కంటి పరీక్షల సేవలను వినియోగించు కున్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు మీడియాతొ మాట్లాడారు. ఇస్కఫ్ రాష్ట్రకార్యదర్శి చల్లగాలి శ్రీదేవి మాట్లాడుతు తమ సంస్థ లక్ష్యం సేవా, స్నేహం అని ఆదిశగా చేపట్టిన ఉచిత వైద్యశిబిరం సేవలను, అవసరం ఉన్న పేదవర్గాల వారు ఉపయోగించుకునేందుకు వీలుగా శనివారం కూడా ఇదే ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్యసేవలు ఉంటాయన్నారు. శ్రీ సాయిమంగా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అద్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ మాట్లాడుతు సమాజంలోని పేదవర్గాలకు ఉచితనేత్ర వైద్యసేవలను చేరువ చేయాలన్న సంకల్పానికి, డాక్టర్ అగర్వాల్ నేత్ర వైద్రశాల వారు చక్కని సహకారం అందిస్తున్నారని, శిబిరం నిర్వాహణలొ సహకరించే ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజుల పాటు, నిర్వహించే, ఉచితనేత్ర వైద్యశిబిరం సేవలలొ తమకు అవకాశం కల్పించిన, అంతర్జాతీయ సంస్థ ఇస్కఫ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించిన ఆప్తమెత్రిస్ట్ కె. కుసుమ కుమారి మాట్లాడుతు శిబిరంలొ కంటి పరీక్షలు చేయించుకున్న వారికి, రిపోర్ట్ మేరకు అందించాల్సిన నేత్ర వైద్య సేవలకు, నెహ్రూ రోడ్ లోని, మైత్రీ హాస్పటల్ సమీపంలోని, డాక్టర్ అగర్వాల్ నేత్ర వైద్యశాలలో, మరింత మెరుగైన నేత్ర వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని, ఆపరేషన్ అవసరమైతే, ఆరోగ్య శ్రీ ద్వారా చేస్తారని తెలిపారు. ఈ శిబిరంలొ వంగా లక్ష్మారెడ్డి, ఒ. మార్కండేయులు, తుంగా బాలస్వామి, జి. నాగసాయి, షేక్ నాగూర్ వలి, లలితానంద ప్రసాద్, దేవరపల్లి నీలాంబరం తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ హీమోఫీలియా దినోత్సవ రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** : ప్రపంచ హీమోఫీలియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గుంటూరులో రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమై, అక్కడి నుంచి వాక్‌థాన్ రూపంలో బొమ్మిడాల కృష్ణమూర్తి ఆడిటోరియం, భారతీయ విద్యా భవన్ వరకు కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వాక్‌థాన్‌కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హీమోఫీలియా బాధితుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఫ్యాక్టర్ ఔషధాల లభ్యతను పెంపొందించడం, ముందస్తు నిర్ధారణను ప్రోత్సహించడం, సమగ్ర వైద్య సేవలను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యమని తెలిపారు. హీమోఫీలియా రోగులకు నాణ్యమైన చికిత్స అందేలా విధాన పరమైన నిర్ణయాలను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. తదుపరి భారతీయ విద్యా భవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వై. డి. రామారావు -- రాష్ట్ర చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎ. కె. పరిదా, జనరల్ సెక్రటరీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్, పి. రామచంద్ర రాజు ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్,డా. డి. శ్రీహరి రావు -- ఖజాంచి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్,డా. రమణ యశస్వి -- సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గుంటూరు
డా. కె. విజయలక్ష్మి జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి, గుంటూరు, డా. ఐ. ఎస్. చైతన్య కుమార్ – అదనపు ప్రొఫెసర్, ట్రాన్స్‌ఫ్యూషన్ మెడిసిన్ & హీమోథెరపీ, డా. ఎం. బి. ఎస్. వి. ప్రసాద్ -- కార్యదర్శి, హీమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్, ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ హీమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ సంయుక్తంగా నిర్వహించాయి. సుమారు 400 మంది హీమోఫీలియా బాధితులు , వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోగులు , వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకుని, చికిత్స విధానాలు, ప్రొఫైలాక్సిస్, సమయానికి చికిత్స యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పొందారు. వైద్య నిపుణులు హీమోఫీలియా నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీవన నాణ్యతను మెరుగుపరచే మార్గాలపై సమగ్ర సమాచారాన్ని అందించారు. ముందస్తు నిర్ధారణ సరైన చికిత్సకు తొలి అడుగు అని వారు వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, హీమోఫీలియా బాధితులకు ఫ్యాక్టర్ మందుల అందుబాటు, మెరుగైన వైద్య సేవలను కల్పించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా "మనమంతా కలిసి మార్పు తీసుకురాగలం" అనే ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు.

## తెనాలి ని మరలా పార్లమెంట్ గా నిలబెట్టండి మంత్రిమనోహర్ వర్యా..



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)**:రాజకీయంగా మహిళాబిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందే ఘడియలు దేశచరిత్రలో సువర్ణాధ్యాయమనే చెప్పాలని, అలాగే డీ లిమిటేషన్ లో తెనాలిని పార్లమెంట్ గా పునరుద్ధరించే బాధ్యత మంత్రి మనోహర్ తీసుకోవాలని, వారి పాలనలోనే తెనాలి పార్లమెంట్ హోదా కోల్పోయిందని, ఆలోపం సరిదిద్దుకునే అవకాశందగ్గరలో ఉందని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతు పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం ద్వార, రాజకీయంగా మహిళలకు మంచి అవకాశాలు లభిస్తాయని, మహిళా బిల్లు ఆమోదం ఓ సువర్ణ అధ్యాయం కానుందన్నారు. డీ లిమిటేషన్ ద్వారా ఏపిలో పెరిగే పార్లమెంట్ సీట్లలో, తెనాలి కూడా ఉండాలన్నారు. నేటి మన నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మనోహర్, నాడు స్పీకర్ గా ఉన్న సమయంలోనే తెనాలికి పార్లమెంట్ హోదా పోయిందని, తిరిగి సరిదిద్దుకునే అవకాశం ఉన్నందున, కూటమి ప్రభుత్వంలో కీలకమైన మంత్రి మనోహర్ తెనాలికి పార్లమెంట్ లభించేలా కృషి చేయాలన్నారు.
రాజకీయంగా, సామాజికంగా, పారిశ్రామికంగా, విద్య, వైద్య, రెవిన్యు పరంగా,వ్యవసాయ పరంగా తెనాలికి ఉన్న ఘనమైన చరిత్ర, పార్లమెంట్ హోదా కోల్పోవడంతొ మసక బారిందని అన్నారు. ఇదే విషయాన్ని తమ ప్రభుత్వంలో పార్లమెంట్ ను జిల్లాగా మార్చిన సమయంలొ తమ భావాలను, తమ నాయకుడి విన్నవించామన్నారు. ఇప్పుడు అవకాశం ఉన్నందున తెనాలిని పార్లమెంట్ గా చేయాలన్న భావన వ్యక్తం చేశారు. అదేవిధంగా మంత్రి మనోహర్ ప్రజలను మభ్య పెట్టే మాటలె, అభివృద్ధి చూపిస్తున్నారని, వాస్తవంగా తెనాలి నియోజక వర్గం లొ, రెండేళ్ళ పాలనలో శాశ్వత అభివృద్ధి లేదని, తమ హయాంలో చేసిన శాశ్వత అభివృద్ధిని ప్రస్తావించారు. సుందర తెనాలి బోస్ రోడ్ లొ, మంత్రి వర్యుల కార్యాలయం ఉన్న ప్రాంతానికే పరిమితమా అన్నారు. ఆధునిక సెంటర్ లైటింగ్ మంత్రి మనోహర్ కార్యాలయ ప్రాంతంలోనే వేశారని ఆరోపించారు. రోడ్ల పై గుంటల దుస్థితి, నాడుళమనోహర్ తెచ్చిన రక్షిత మంచినీటి పధకంతొ మొదలైందని, నేటికి గుంటల రోడ్లపై ఇబ్బందులు తప్పడం లేదని, కుళాయి నీరు సరిగా ఇస్తున్నదీ లేదన్నారు. అధికారుల పాలనలొ అవినీతి పెరిగిందని ఆరోపించారు. మీడియా సమావేశంలొ వైసిపి పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రానున్న 2 రోజులు విభిన్న వాతావరణం

**అమరావతి** : రానున్న రెండు రోజులు రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో ఎండతీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో మేఘావృతమైన వాతావరణంతో పాటు పిడుగులతో కూడిన అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మరాఠ్వాడ నుంచి కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో ఈ నెల 18న పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు.

# అవకతవకలకు చోటివ్వబోం

- **మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**
- **గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను అడ్డం పెట్టుకుని జేబులు నింపుకున్నారు**
- **ఎక్సైజ్ సురక్ష, ట్రాక్ అండ్ ట్రేస్ విధానాలతో ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు**



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** : ఏపీ ఎక్సైజ్ వ్యవస్థను సంపూర్ణంగా ప్రక్షాళన చేసి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఎక్సైజ్ కార్యాలయానికి విచ్చేసిన మంత్రి తొలుత మద్యం పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంపిల్స్ పరిశీలించారు. అనంతరం మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపు స్టాక్ రికార్డుల్ని తనిఖీ చేశారు. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా బాటిళ్లను స్కాన్ చేసి వివరాలను పరిశీలించారు. షాపుకు వచ్చిన మద్యం కొనుగోలు దారులతో మాట్లాడి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.
అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని అందించాం. గత ఐదేళ్లు ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. సొంత బ్రాండ్లను అమ్మకంతో జేబులు నింపుకున్నారు. క్వాలిటీకి తిలోదకాలిచ్చి కల్తీ మద్యాన్ని అమ్మారు. ఫలితంగా గత ఐదేళ్లలో సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఇప్పటికీ ఆస్పత్రుల్లో ప్రాణాలతో పోరాడుతున్నారు.
అందుకే మద్యం అమ్మకాల్లో వినూత్న మార్పులు తీసుకొచ్చే లక్ష్యంతో విశాఖపట్నం, కాకినాడ, చిత్తూరు, కర్నూలు, గుంటూరులో టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. జుహీూ నుంచి డిస్టిలరీ, బాటిలింగ్ వరకు అన్ని చోట్ల పరీక్షలు నిర్వహిస్తున్నాం. బ్యాచ్‌ల వారీగా పరీక్షించిన తర్వాతే షాపులకు తరలిస్తున్నాం. ప్రతి బ్యాచ్ వారీగా పరీక్షించి, మద్యంలో ఎలాంటి రసాయనాలున్నాయనేది కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. వైసీపీ హయాంలో ఏడాదికి సగటున 14 వేల శాంపిల్స్ పరీక్షిస్తే.. ప్రస్తుతం ఏటా నెలా 30 వేలకు పైగా శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నాం. ఫలితంగా నాసిరకమైన మద్యం కనిపించకుండా చేశాం. గత ఐదు సంవత్సరాలు నాణ్యమైన మద్యం బ్రాండ్లను తరిమేసి, కల్తీ బ్రాండ్లను తీసుకొచ్చారు. ఫలితంగా బీర్లు, మద్యం అమ్మకాలు పడిపోయాయి. పొరుగు రాష్ట్రాల నుండి ఏపీకి మద్యం తరలింపు భారీగా పెరిగింది. గత ప్రభుత్వ హయాంలో సుమారు లక్ష కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే డిజిటల్ లావాదేవీలు 1శాతం కూడా లేకుండా మొత్తం క్యాష్ అండ్ క్యారీ విధానంలో జరిపి తాడేపల్లి ప్యాలెస్ నింపుకున్నారు. కానీ నేడు రాష్ట్రంలో సుమారు 40 శాతానికి పైగా లావాదేవీలు డిజిటల్ పేమెంట్ల రూపంలోనే జరుగుతున్నాయి. గతంలో మద్యం షాపులకు ఇండెంట్లు మొత్తం వారికి నచ్చినట్లు చేశారు. డిక్టేటర్ షిప్ కారణంగా కల్తీ మద్యానికి ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. కానీ నేడు ఆటోమేటెడ్ ఆర్డర్ ఫర్ సప్లై విధానం ద్వారా పారదర్శకతకు ప్రాధాన్యమిచ్చాం. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రంలో మద్యం అమ్మకాలు పెరగడంతో పాటుగా, పొరుగు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు తగ్గాయి. నాటు సారా నిర్మూలన కోసం నవోదయం 2.0 కార్యక్రమం ప్రారంభించాం. సామాన్యుల కోసం రూ. 99 అందుబాటులోకి తీసుకొచ్చాం.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో వైసీపీ నేతలు కుట్రలకు తెరలేపారు. ఉద్దేశ్యపూర్వకంగా మొలకలచెరువు, ఇబ్రహీపట్నంలో కల్తీ మద్యం తయారు చేసి అమ్మేందుకు ప్రయత్నించి, ఆ నెపాన్ని ప్రభుత్వంపై నెట్టారు. కల్తీకి అవకాశమే లేకుండా ఎక్సైజ్ సురక్ష యాప్ కూడా తీసుకొచ్చాం. ఆ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌ను ట్రాక్ అండ్ ట్రేస్ చేయడంతో పాటుగా, తయారీ నుండి ప్రతి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాం. ఏ దశలో కూడా తప్పు జరగడానికి వీల్లేకుండా చర్యలు తీసుకున్నాం. టైమింగ్స్, ఎమ్మార్పీ విషయాల్లో ఉల్లంఘనలకు పాల్పడకుండా అధికారులకు కీలక ఆదేశాలిచ్చాం.
రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లను అవసరం మేరకు మరిన్ని పెంచేలా సన్నాహాలు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ఫలితంగా.. పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రవాణా నిలిచిపోయింది. అదే సమయంలో అక్కడి మద్యంతో పోలిస్తే ఏపీలో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండడంతో.. సరిహద్దు జిల్లాల్లో అమ్మకాలు కూడా 30-50 శాతం వరకు పెరిగాయి. జగన్ రెడ్డి హయాంలో దేశంలోనే అతిపెద్ద మద్యం కుంభకోణానికి పాల్పడ్డారు. విచారణ పారదర్శకంగా జరుగుతోంది. తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. రాష్ట్రంలోని ప్రతి మద్యం షాపులో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఏ షాప్ ఎప్పుడు తెరుస్తున్నారు, ఎప్పుడు మూస్తున్నారో పరిశీలించడం లక్ష్యంగా ఎక్సైజ్ ఐ యాప్ అందుబాటులో ఉంచాం. ఎక్కడైనా తప్పు జరిగినట్లు గమనిస్తే ప్రజలు స్వచ్ఛందంగా ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పించామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఇరాన్‌తో ఒప్పందానికి దగ్గరలో ఉన్నాం



**వాషింగ్టన్** : అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఒప్పందానికి దగ్గరలో ఉన్నామని తెలిపారు. వచ్చే వారాంతంలో అమెరికా, ఇరాన్ దేశాల మధ్య చర్చలు జరగొచ్చని చెప్పారు. యుద్ధం త్వరగా ముగుస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. "ఏం జరగనుందో మనం చూడబోతున్నాం. ఇరాన్‌తో ఒప్పందం చేసుకోవడానికి చాలా దగ్గరలో ఉన్నామని నేను అనుకుంటున్నాను" అని ట్రంప్ చెప్పారు. వైట్‌హౌజ్ బయట రిపోర్టర్లతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత లాస్ బేగాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'ఈ యుద్ధం చాలా త్వరలో ముగియాలి' అని తెలిపారు.
ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవోన్‌తో మంచి చర్చలు జరిగాయని ట్రంప్ చెప్పారు. వారిని వైట్ హౌజ్‌కు ఆహ్వానించి శాశ్వత శాంతి కోసం చర్చలు జరపాలని ఆయన యోచిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సైనిక ప్రధానాధికారి డాన్ కైనెలకు ఇజ్రాయిల్-లెబనాన్ మధ్య శాశ్వత శాంతి సాధించేందుకు పని చేయాలని ట్రంప్ ఆదేశించినట్టు చెప్పాయి. ఇటు ఇరాన్ కూడా కాల్పుల విరమణను స్వాగతించింది. పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరిందని వివరించింది.

**ట్రంప్ వ్యాఖ్యలపై ఐఆర్ఐబి వ్యంగ్యాస్త్రాలు**

**టెహ్రాన్, వాషింగ్టన్** : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ఉచిత చమురు, హార్ముజ్ జలసంధి వ్యాఖ్యలపై ఇరాన్ వ్యంగ్యంగా స్పందించింది. అవి గాలిలో కోటలు కట్టడం లాంటివని పేర్కొంది. చర్చల్లో ఎలాంటి వాస్తవ పురోగతీ లేదని సూచించింది. ఈ మేరకు ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ బ్రాడ్‌కాస్టింగ్ (ఐఆర్ఐబీ) ట్రంప్ వ్యాఖ్యలకు సంబంధించి ఒక వీడియోను విడుదల చేసింది. "మా చర్చలు చాలా విజయవంతంగా సాగుతున్నాయి. ఇదే జరిగితే త్వరలో ప్రకటిస్తాం. అప్పుడు మాకు ఉచితంగా చమురు, హార్ముజ్ జలసంధి లభిస్తాయి. అన్నీ బాగుంటాయి" అని ఆ వీడియోలో ట్రంప్ చెప్పారు.
ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ ఇరాన్ మీడియా ఒక కవితాత్మకమైన వ్యాఖ్యను ఉపయోగించింది. "గాలిలో కోటలు కట్టడం! పర్షియన్ సామెతలో కూడా ఇలాంటిదే ఉంది.. 'ఒంటె పత్తి గింజల గురించి కలలు కంటుంది, కొన్ని సార్లు వాటిని మింగేస్తుంది, మరికొన్నిసార్లు ఒక్కొక్కటిగా తింటుంది'" అని ప్రయోగించింది. వాస్తవానికి దూరంగా ఉన్న, అసాధ్యమైన ఆశలు పెట్టుకునే విషయంలో ఈ సామెతను వాడుతారు. కాగా పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ కేంద్రంగా అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమైన విషయం విదితమే. ఈ పరిణామాల అనంతరం అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై ఇరాన్ ఈ విధంగా స్పందించింది.

# అంబానీని మించిన అదానీ సంపద

**ముంబయి** : అదానీ గ్రూపు ఛైర్మన్ గౌతం అదానీ సంపదలో ముకేష్ అంబానీని దాటేశారు. ఇటీవల అదానీ గ్రూప్ షేర్లు మార్కెట్‌లో దూసుకుపోవడంతో గౌతమ్ అదానీ తన చిరకాల ప్రత్యర్థి ముకేష్ అంబానీని వెనక్కి నెట్టి ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా అవతరించారని బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ వెల్లడించింది. ఈ రిపోర్ట్ ప్రకారం.. అదానీ నికర విలువ 92.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.5లక్షల కోట్లు)కు చేరుకోగా.. అంబానీ 90.8 బిలియన్ డాలర్ల (8.40 లక్షల కోట్లు)తో తర్వాతి స్థానానికి పడిపోయారు. కేవలం ఒక్క రోజులోనే అదానీ తన సంపదకు 3.56 బిలియన్లు (రూ. 33వేల కోట్లు) జోడించుకోవడం గమనార్హం. అంతర్జాతీయంగా అదానీ ర్యాంక్ 19గా, అంబానీ ర్యాంక్ 20గా ఉంది. టాప్ 500లో 23 మంది భారతీయ పెట్టుబడిదారులున్నారు. అధిక ధరలతో సామాన్యుడి జేబు ఖాళీ అవుతున్న వేళ.. బిలియనీర్ల ఆస్తుల పెరుగుదలపై జరుగుతున్న చర్చ ఆర్థిక నిపుణుల్లో ఆలోచన రేకెత్తిస్తోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, చమురు ధరల అస్థిరత, తగ్గుతున్న కొనుగోలు శక్తి కారణంగా సామాన్యుల పొదుపు హరించుకుపోతోంది. సగటు భారతీయుడి వాస్తవ ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో వృద్ధి చెందక పోవడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు అదానీ సంపద 8.1 బిలియన్ డాలర్లు పెంచుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ )**: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించారు. మొత్తం 104 దరఖాస్తులు రాగా, అందులో ప్రధానంగా రెవెన్యూ, పెన్షన్లు, మున్సిపల్ మరియు పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. అందిన అర్జీలను పరిశీలించిన జీవీ ఆంజనేయులు, ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.

## తాడిశెట్టి మురళి కి ఘన సన్మానం.



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన తాడిశెట్టి మురళీమోహన్ కు ది ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఈవివి యువ వాహినీల సంయుక్త ఆధ్వర్యం లో ఘన సన్మానం జరిగింది. శుక్రవారం నవభారత్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు, ఈవీవి. యువకళావాహిని అధ్యక్షుడు వెచ్చ కృష్ణమూర్తి తదితరులు తాడిశెట్టి మురళీమోహన్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాడిశెట్టి మురళీమోహన్ మాట్లాడుతూ.. టిడిపి అధిష్టానం తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. ఏల్చూరి వెంకటేశ్వర్లు, వెచ్చ కృష్ణమూర్తి మాట్లాడుతూ..కష్టపడే తత్వం ఉన్న వారికి పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. మురళి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంబరాసు వాసు, అన్నంరాజు సాయిరాం, కొండబోయిన శ్రీను, కాకుమాను పున్నారావు, పరస కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు, రక్షణ కోసం కృషి చేద్దాం

- **గుంటూరులో బాలల పరిరక్షణ సమావేశం**



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** : గుంటూరు జిల్లా కలెక్టర్ ప్రాంగణం లోని ఎస్ ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ నందు జిల్లా బాలల పరిరక్షణ విభాగము , జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలో పిల్లల భద్రత రక్షణ హక్కుల పరిరక్షణ కోసం సమగ్రమైన పాఠశాల భద్రతా ఫ్రేమ్ వర్క్ తయారీ – నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం జోక్యం అనే అంశంపై జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు.
ఈ వర్క్ షాపుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ కేజీవి పద్మలత, సిహెచ్ మధుసూదనరావు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి సాధికారత అధికారిణి పిపిజి ప్రసూన, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ టి శ్రీవాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ విజయ్ కుమార్, క్రాఫ్ట్ ఎన్జీవో రాష్ట్ర డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి పాల్గొన్నారు.
రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు కే. జీ.వి పద్మలత మాట్లాడుతూ ప్రతి పాఠశాలను చైల్డ్ ఫ్రెండ్లీ పాఠశాలగా తీర్చిదిద్దుటకు ప్రధానోపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలని అందుకు డెన్మార్క్ దేశం వారు వారి పాఠశాలలో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియపరిచారు.
రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు సిహెచ్ మధుసూదనరావు మాట్లాడుతూ పిల్లలతో అభద్రతాభావం ఎక్కువగా ఉండటాన్ని కమిషన్ గమనించినదని, దానిని పూర్తిస్థాయిలో నిర్మూలించుటకు పాఠశాల పరిసర ప్రాంతాలలో పిల్లల భద్రతకు అవసరమైన సదుపాయాలు కల్పించుటకు అవసరమైన కార్యాచరణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపొందించి అమలు చేయుట ద్వారా పిల్లలకు స్వేచ్ఛావిత భద్రతను కల్పించగలవారము అవుతాము అని తెలియజేశారు పాఠశాల తరగతి గదుల గోడలపై ప్రహరీ గోడలపై నైతిక విలువలను తెలియజేసే చిత్రాలు వేయటం సూక్తులు రాయడం ద్వారా పిల్లలలో నైతిక విలువలను పెంపొందించుటకు ప్రతి ప్రధానోపాధ్యాయుడు కృషి చేయాలని తెలియజేశారు.
జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య పరస్పర సంభాషల ద్వారా విద్యార్థుల యొక్క మనోభావాలను ఉపాధ్యాయులు తెలుసుకొనుటకు తద్వారా పిల్లలను సరైన రీతిలో చక్కదిద్దుటకు అవకాశం ఉంటుందని తెలియజేశారు ప్రతి ఉపాధ్యాయుడు తన బోధన సమయంలో మొదటి ఐదు నిమిషాలు విద్యార్థులకు నైతిక విలువల ప్రాధాన్యతను కథలు నిజ జీవిత సంఘటనల ద్వారా తెలియజేయాలని తద్వారా నైతిక విలువలతో కూడిన విద్యాధికులుగా పిల్లలు అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని అప్పుడే మన దేశం ప్రగతి పథంలో నడుస్తుందని తెలియజేశారు.
జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారిని పి పి జి ప్రసూన ప్రారంభ ఉపన్యాసం చేస్తూ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పాఠశాల భద్రత అంశంపై విడుదల చేసిన స్టాండింగ్ ఆపరేటివ్ ప్రొసీజర్స్ లోని లోపాలను గుర్తించి తగిన ప్రణాళికను రూపొందించుటకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ ఈ వర్క్ షాప్ ద్వారా ఎస్ఓపి నీ అధ్యయనం చేసి ఏమైనా సవరణలు ఉంటే తెలియజేయాలని సూచించారు.
జిల్లా మిషన్ కోఆర్డినేటర్ టి శ్రీవాణి మాట్లాడుతూ తాము తరచుగా స్కూలుకు వెళ్లి పిల్లలతో మాట్లాడిన సందర్భంలో బాల్యవివాహాలు బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువగా గుర్తించామని టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఎక్కువగా తమ దృష్టికి వస్తున్నాయని ముందుగానే ఉపాధ్యాయులు డ్రాప్ ఔట్లు ను గుర్తించి అధికారులకు తెలియపరచనిచో ఈ సమస్యను అధిగమించే అవకాశం ఉంటుందని తెలియజేశారు.
జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మన గుంటూరు జిల్లాలో చైల్డ్ ప్రొటెక్షన్ ప్రోటోకాల్ సిస్టంను అమలు పరచా వారి ఆదేశాలను పాటిస్తూ జిల్లాలో బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులు అందరికీ ఉందని తెలియజేశారు.
ఈ కార్యక్రమ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ విజయ్ కుమార్ క్రాఫ్ట్ ఎన్జీవో ప్రోగ్రాం డైరెక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి కాకుమాను జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరాస్వామి మందిరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నగేష్ ఫోక్సో చట్టం 2012, జోనల్ జస్టిస్ చట్టం కు సంబంధించి ఉపాధ్యాయుల పాత్ర, ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009, విద్యాసంస్థలలో శారీరక దండన వంటి అంశాలపై శిక్షణ కల్పించారు..

# ప్రజా ప్రణాళిక - ప్రగతి వేదిక



**ఆదిలాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) :**99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 'ప్రజా ప్రణాళిక – ప్రగతి వేదిక' కార్యక్రమాన్ని ఆదిలాబాద్ లోని ఎస్టీయూ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల శంకర్ ,మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి 99 రోజుల్లోనే పరిష్కరించడమే ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పట్టణంలో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల పనుల పురోగతిని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యం, చెత్త సేకరణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వార్డుల వారీగా సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు. సబ్ కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తున్నామని, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనం చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏదైనా సమస్య ఉంటే మీ–సేవ, పురపాలక కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రుణాల చెక్కులు, అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న వ్యాపారులకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, ఎల్.డీ.ఎం ఉత్పల్ కుమార్ ధమ్, మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్, తహసిల్దార్ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్, డీవైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, సీడబ్ల్యూఓ మిల్కా ట్రాఫిక్ ఎస్సై దేవేందర్,కౌన్సిలర్లు అర్ణపూర్ణ, స్వాతి, ధోని జ్యోతి,చరణ్ గౌడ్, మున్న జైస్వాల్,గంట జీవన్,విజయ్, ఆత్రం వేంకటేష్, నాగ్ సేన్, మహెబూబ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్‌తో సురక్షిత ప్రయాణం సుఖమయ జీవితం

**-మందమర్రి సీఐ పర్స రమేష్**









**మందమర్రి టౌన్ :** రహదారి భద్రతపై అవగాహన పెంచడం మరియు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మందమర్రి పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మందమర్రి పోలీస్ స్టేషన్, ఎంఆర్ఓ కార్యాలయం మరియు మున్సిపల్ కార్యాలయాల్లో, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో, పెట్రోలు బంకు లలో ఇకపై 'నో హెల్మెట్ – నో ఎంట్రీ' నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు సీఐ రమేష్ స్పష్టం చేశారు. గురువారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బందితో కలిసి ఈ యొక్క ర్యాలీ మరియు హెల్మెట్ యొక్క ప్రాధాన్యత పై అవగాహన సదస్సు నిర్వహించినారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలని, లేనిపక్షంలో లోపలికి అనుమతించబోమని బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించే ముందు పోలీసు సిబ్బంది అందరూ విధిగా హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలవాలని ఆదేశించారు. అరైవ్ అలైవ్ లక్ష్యం: సురక్షిత ప్రయాణం సుఖమయ జీవితం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించేలా చైతన్యపరచడమే ఈ ప్రచార ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ. సిబ్బంది మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసులు హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది.

## బెల్లంపల్లిలో రోడ్డు భద్రతా వారోత్సవాలు







**బెల్లంపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతా వారోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం "ఎరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా 4వ రోజు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఏసీపీ వి. కిరణ్ కుమార్ హాజరై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఆటో రిక్షాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహన పత్రాలను పరిశీలించారు. డ్రైవర్లకు ప్రయాణికుల భద్రత, ఓవర్‌లోడింగ్ నివారణపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సీఐ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ అలవాటు చేసుకోవాలని, చట్టాన్ని గౌరవించాలని కోరారు.

## వాహనదారులు కంటి చూపు పై జాగ్రత్త వహించాలి

**- పస్రా గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి పరీక్షా శిబిరం**

**- పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లు,వృద్ధులకు కంటి పరీక్షలు**



**గోవిందరావుపేట (జర్నలిస్ట్ ఫైల్) :** గోవిందరావుపేట మండలం పస్రా గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి పరీక్షా శిబిరాన్ని పోలీసులు నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించామని పసర ఎస్ ఐ తాజుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్లు మరియు వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు పాల్గొన్న వారికి కంటి ఆరోగ్యంపై సూచనలు అందించడంతో పాటు,అవసరమైన వారికి మందులు మరియు చికిత్సపై మార్గదర్శనం చేశారు. ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు కంటి చూపు సరిగా ఉండటం ఎంత ముఖ్యమో వివరించారు. ఈకార్యక్రమంలో రెండవ ఎస్ఐ ఆంజనేయులు,స్థానిక ప్రజలు,ఆటో డ్రైవర్లు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ - 2026 కార్యక్రమం నిర్వహణ

**-రోడ్డు ప్రమాదాల తగ్గింపే లక్ష్యం -- ఎస్సై కిరణ్ కుమార్**





**బెల్లంపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తూ ప్రజల ప్రాణ భద్రతను కాపాడడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్ – 2026"కార్యక్రమాన్ని రెండో దశలో నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముఖ్య అతిథులుగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల తగ్గింపు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంపు, సురక్షిత ప్రయాణం ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని రోజులుగా ఈ అవగాహన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని తెలిపారు. ముఖ్య కూడళ్ల వద్ద సైన్‌బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. లేన్ డిసిప్లిన్ డ్రైవ్‌లో భాగంగా తప్పుగా ఓవర్‌టేకింగ్ చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎడమ లేన్‌లో ప్రయాణాన్ని తప్పనిసరి చేస్తామని స్పష్టం చేశారు. హెల్మెట్ అమలు కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే సీట్‌బెల్ట్ అమలుపై కూడా ప్రధాన కూడళ్ల వద్ద తనిఖీలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపకుండా నిరోధించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ, బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజల భద్రత, ప్రాణ రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు చేస్తున్న కృషిని అభినందించారు.

## ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యం: సర్పంచ్ సింగతి రాజేష్



**బెల్లంపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** బెల్లంపల్లి మండలం కన్నాల రైతువేదికలో నిర్వహించిన 99 రోజుల ప్రణాళిక మండలస్థాయి సభలో బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సింగతి రాజేష్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇంకా అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి మండలంలో అభివృద్ధి నిధుల కేటాయింపులో పక్షపాతం జరుగుతోందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే విడుదల చేసిన నిధుల్లో బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. శాంతిఖని గని ప్రభావిత గ్రామంగా ఉన్న బట్వాన్‌పల్లికి సిఎస్ ఆర్ , డి,ఎం, ఎఫ్, టి నిధుల్లో ప్రాధాన్యత కల్పించి తక్షణమే అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రత్నం సోము, సదువుల వెంకటరమణ, గ్రామస్తులు గోమాస వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## "అరైవ్ ఎ లైవ్"తో రోడ్డు భద్రతపై అవగాహన

**- ట్రాఫిక్ నిబంధనలు పాటించండి**

**-ఎస్సై సుధీర్ రావు**



**రాయికల్ (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజలు, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరాలని ఎస్సై సుధీర్ రావు సూచించారు. గురువారం రాయికల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువత, ఆటో డ్రైవర్లు, ప్రజాప్రతినిధులకు "అరైవ్ ఎ లైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే పరిమితికి మించి ఓవర్‌లోడ్ ప్రయాణాలు చేయవద్దని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దుస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆటో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్, తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, కౌన్సిలర్ రాకేష్ నాయక్,నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, మచ్చ శేఖర్, బాపురపు రాజీవ్, సాయి, ఏఎస్ఐ సైఫోద్దీన్, పోలీసు సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పన్ను చెల్లిస్తే 5% రాయితీ

**-ఏప్రిల్ 30 వరకు మాత్రమే మున్సిపల్ కమిషనర్**

**బెల్లంపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :**బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రజలకు ఇంటి పన్నుపై 5 శాతం రాయితీ కల్పిస్తూ ఎర్లీ బర్డ్ స్కీమ్‌ను అమలు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నును ముందుగానే చెల్లించిన వారికి ఈరాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశం ఏప్రిల్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఆలస్యం చేయకుండా తమ ఇంటి పన్నులను చెల్లించాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయం, ఏరియా బిల్‌కలెక్టర్లు,వార్డ్ అధికారుల ద్వారా లేదాఆన్‌లైన్‌ల https://cdma.cgg.gov.in/cdma_arbs/ CDMA_PG/PTMenu ద్వారా పన్నులు చెల్లించవచ్చని వివరించారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు

# బెల్లంపల్లి సి.ఓ.ఈ విద్యార్థులకు జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



**బెల్లంపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సి.ఓ.ఈ) బెల్లంపల్లి విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న డి. విశ్వతేజ, బి. రిషేంద్ర వర్మలు మార్చి 7 నుంచి 9 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు తరపున అద్భుత ప్రతిభ కనబరిచారు. వారి కీలక ప్రదర్శనతో జట్టు గోల్డ్ మెడల్ (మొదటి స్థానం) సాధించింది. ఈ విజయంతో వారు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికై, ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 22 వరకు జరగనున్న జాతీయస్థాయి అండర్–14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థుల ప్రతిభపై పాఠశాల ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు చదువుతో సమానమని విద్యార్థులకు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ క్రీడలో మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. జెడ్‌ఓ గిరిజ మేడం, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎండి యాకూబ్, డీసీఓ, డీఈఓ యాదయ్యలు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వాహనం, ముచ్చకుర్తి రాజశేఖర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లకు అవమానం

**- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**రాయికల్ (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ అన్ని వార్డులను కలుపుకొని ప్రజల సమక్షంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఈ కార్యక్రమాన్ని 12వ వార్డ్ సభ్యునిగా గురువారం ఉదయం నిర్వహిస్తామని ముందుగా తెలియజేసినా, అనంతరం ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సాయంత్రానికి మార్చి నిర్వహించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. సంబంధిత అధికారుల నుంచి సరైన సమాచారం అందకపోవడంతో, కార్యక్రమం జరుగుతుందా లేదా అనే అనిశ్చితి నెలకొంది. కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంటున్న సమయంలో వార్డ్ ప్రజలు సమాచారం అందించడంతో, తక్షణం అక్కడికి చేరుకున్న 12వ వార్డ్ సభ్యుడు కల్లెడ చిన్న ధర్మపురి తీవ్ర అవమానానికి గురయ్యారు. కార్యక్రమంలో స్టేజ్‌పైకి కూడా ఆహ్వానించక పోవడం అధికారుల వ్యవహారశైలిపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన వార్డ్ సభ్యుడు, ఇది స్పష్టమైన అధికార దుర్వినియోగమని ఆరోపించారు. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రేపు కలెక్టర్ కి, సీడీఎంఏ అధికారులకు రాతపూర్వక ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, 1వ మరియు 5వ వార్డ్ సభ్యురాళ్లకు కూడా కార్యక్రమంపై ఎటువంటి సమాచారం అందలేదని వెల్లడైంది. ప్రోటోకాల్స్‌పై అవగాహన లేకుండా వ్యవహరిస్తున్న అధికారులను తక్షణం బాధ్యత నుంచి తప్పించాలని ఆయన మీడియా ద్వారా కోరారు. ప్రజాపాలన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు సరైన గౌరవం ఇవ్వకపోవడం పట్ల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# దేవాలయ మార్గానికి సీసీ రోడ్డు కోరుతూ ఎమ్మెల్సీ ఎల్. రమణకు వినతి

**రాయికల్ (జర్నలిస్ట్ ఫైల్) :**



రాయికల్ మండలం తాట్లవాయి, అల్యానాయక్ తండ గ్రామానికి చెందిన పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్సీ ఎల్. రమణను కలిసి గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యను వినతిపత్రం ద్వారా వివరించారు. తాట్లవాయి గ్రామంలోని దేవాలయం నుండి పురాతన స్వామి దేవాలయం వరకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో, జాతర సమయంలో వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ మార్గం పూర్తిగా దెబ్బతినడంతో ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాట్లవాయి గ్రామం నుండి దేవాలయం వరకు సుమారు 500 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఎమ్మెల్సీని కోరారు. ఈ వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్సీ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో అల్యానాయక్ తండ సర్పంచ్ జ్యోతి,తాట్లవాయి సర్పంచ్ మల్లేశం పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నీటిని వృధా చేయవద్దు- నీటిని పొదుపు చేసుకుందాం

**-మున్సిపల్ కమిషనర్ శేషఫణి**



**జర్నలిస్ట్‌ఫైల్:**కడప జిల్లా యర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషపాణి ప్రస్తుతం వేసవికాలం జరుగుతుందని, నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందని కావున నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకుందాం అని మున్సిపల్ కమిషనర్ ప్రజలకు తెలిపారు. పట్టణానికి నీటి సరఫరా పోట్లదుర్తి, రామాం జనేయపురం, కమలాపురం నుండి జరుగును. అదే విధంగా దా దాపు 38 బోర్ వెల్స్ నుండి నీటి సరఫరా జరుగును. కావున పుర ప్రజలు నీటి సరఫరా ప్రవాహం వేసవి కాలమున తక్కువగా ఉన్నందున మెయిన్ వీదు ల యందు ఉన్న ప్రజలు నీటిని వృధా చేయకుండా సక్రమంగా వినియో గించుకుని చివరిన వీధుల యందు ఉన్న ప్రజలకు నీటిని వినియోగించుకునే అవకాశం ఇవ్వవలసిందిగా, ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి ఒక ప్రకటనలో తెలిపారు.

## 'ఫ్రైడే డ్రై డే' పాటించండి : వైద్యాధికారి హనోక్ బాబు




**పినపాడు, (జర్నలిస్ట్ ఫైల్) :** దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించాలని పినపాడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు సూచించారు. శుక్రవారం మలేరియా, ఆరోగ్య సిబ్బందితో కలిసి స్థానికంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా "నీటి నిల్వ లేకుండా చూడండి--దోమల అభివృద్ధిని అరికట్టండి", "చిన్న దోమ--పెద్ద ప్రమాదం", "దోమలు ప్రజారోగ్యానికి శత్రువులు", "వేపాకు పొగ--దోమలకు సెగ" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.

ఈ సందర్భంగా హనోక్ బాబు మాట్లాడుతూ, ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా చూసుకుంటే దోమలు గుడ్లు పెట్టే అవకాశమే ఉండదన్నారు. దోమలు గుడ్లు పెట్టిన 8 నుంచి 10 రోజుల్లో పెద్ద దోమలుగా మారుతాయని, వారానికి కనీసం ఒకసారి నీటి నిల్వలను తొలగిస్తే దోమల పెరుగుదలను అరికట్టవచ్చని వివరించారు. ప్రజల సహకారంతోనే ఈ చర్యలు ఫలిస్తాయని తెలిపారు. ఇన్చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ, నీటిని పరిశీలించడం, శుభ్రపరచడం, మూతలు పెట్టడం అనే మూడు చర్యల ద్వారా దోమల ఉత్పత్తిని తగ్గించవచ్చని చెప్పారు. ప్రతి శుక్రవారం నీటి నిల్వలను తొలగించడం ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు, బోదకాలు వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు. దోమతెరలు వినియోగించడం, పూర్తి వస్త్రధారణ పాటించడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని స్వయం సహాయక సంఘాలకు రుణాలు దక్కాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** స్త్రీనిధి రుణాలు కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా జిల్లాలోని అన్ని మండలాల్లోని స్వయం సహాయక సంఘాలకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. కొన్ని సంఘాల్లో కనీస సభ్యుల సంఖ్య లేకపోవడం వల్ల రుణ ప్రణాళిక అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను అధిగమించేందుకు అన్ని సంఘాలకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది స్త్రీనిధి యాక్షన్ ప్లాన్ కింద రూ. 257.44 కోట్లు, ఉన్నతి యాక్షన్ ప్లాన్ కింద రూ. 42.15 కోట్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో నిర్వహించిన వార్షిక రుణ మరియు జీవనోపాధుల ప్రణాళిక జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ?పల్నాడు జిల్లా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకు సహకరించిన బ్యాంకు ప్రతినిధులను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం రుణాలు అందించడమే కాకుండా, ఏ తరహా రుణాలు పొందితే సభ్యులకు గరిష్ట ఆదాయం లభిస్తుందో క్షేత్రస్థాయిలో వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు బ్యాంకు రుణాల వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో అభివృద్ధి క్లస్టర్లు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలలింకేజీ ద్వారా ఎక్కువ మొత్తంలో రుణాలు మంజూరు చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటా:ఎమ్మెల్యే నసీర్

- నా కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చు
- త్వరలో ఈస్ట్ నియోజకవర్గ ప్రజల కోసం టోల్ ఫ్రీ
- ప్రజాదర్బార్ తో ప్రజలకు మరింత చేరువయ్యాం
- గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డుల్లో కోత
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- ప్రజాదర్బార్ లో 164 అర్జీలు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం ప్రజాదర్బార్ ద్వారా కలిగిందని, ఇది తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. అయ్యా రేషన్ కార్డు ఇచ్చారు.. అందులో పేర్లు తప్పులుగా వచ్చాయి. సరి చేయించండి అంటూ ఒకరు.. పింఛన్ కోసం ఎన్నో రోజులుగా కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. పింఛన్ ఇప్పించండయ్యా అంటూ మరొకరు.. జగన్ ప్రభుత్వంలో సెంటు స్థలం ఇచ్చామని పట్టా చేతిలో పెట్టారు.. కానీ స్థలం ఎక్కడ ఉందో చూపించ లేదు అంటూ ఇంకొకరు ఎమ్మెల్యే నసీర్ కు అర్జీలు అందజేశారు. వివిధ సమస్యలపై మొత్తం 164 అర్జీలు దాఖలు కాగా కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ఫోన్ లో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపడతామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. త్వరలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, పెద్ద ఇల్లు ఉందని, ఇలా ఏవేవో కుంటిసాకులు చెప్పి పింఛన్లు, రేషన్ కార్డులకు ఎగనామం పెట్టారని తెలిపారు. దీంతో ప్రజాదర్బార్ లో ఎక్కువ శాతం పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని తెలిపారు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే కడుపు నిండా ఆహారం పెట్టే గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. అగ్గిపెట్టెలులాంటి సెంటు భూమి ఇచ్చి నిరుపేదల జీవితాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేసి ప్రజలతో శభాష్ అనిపించుకున్నారని వివరించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం 18 నెలల కాలంలోనే మెగా జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నామని చెప్పారు. ఏ సమస్య వచ్చినా గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## నేడు స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర పకడ్బందీగా నిర్వహించాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "వాటర్ - పాజిటివ్ ఆంధ్రా"థీమ్ తో అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలన్నారు. వర్షపు నీటి సంగ్రహణ నిర్మాణాల మరమ్మత్తు, పునరుద్ధరణ., చెరువులు, కుంటలు శుభ్రపరచడం, పరిరక్షణ చేయడం., ఇంకుడు గుంతలు నిర్వహణ, విస్తరణ., శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, ప్రోత్సాహం., నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫోటోలు సాసా యాప్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, ముఖ్య కార్యనిర్వాహక అధికారి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు పక్కాగా జరుగుటకు దృష్టి సారించాలని ఆదేశించారు.

**స్వీయ గణనలో పాల్గొనండి**

స్వీయ గణనలో ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ కోరారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునేందుకు వీలుగా 15 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న తొలి జనాభా గణనగా ప్రత్యేకత సంతరించుకుందన్నారు. జన గణన వల్ల పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదని చెప్పారు. పీరియాడికల్ గా జరిగే ఒక కార్యక్రమాన్ని తద్వారా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటాకు ఉపయోగపడుతుందని చెప్పారు. జన గణ నాలో ఓటీపీ కేవలం లాగిన్ కొరకు మాత్రమే అడగడం జరుగుతుందని బ్యాంకు గాని ఇతర సంబంధిత వివరాలు ఇందులో అడగడం జరగదని దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి కుమారి, ఎం.టి.ఎం.సి అదనపు కమిషనర్ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై విద్యాసంస్థ విజయోత్సవ ర్యాలీ



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** జూనియర్ ఇంటర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో విజకేతనం ఎగురవేసిన ఎన్నారై విద్యార్థులతో, విద్యాసంస్థ ప్రతినిధులు పట్టణంలో విద్యా విజయోత్సవ ర్యాలి ఘనంగా నిర్వహించారు.

శుక్రవారం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్ లోని, ఎన్నారై జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీలో, విద్యార్థులు, అధ్యాపకులు ద్విచక్ర వాహనాలు, కళాశాల బస్సులతో కొనసాగిన ర్యాలీ, వివిధ కుడళ్ళను కలుపుకుంటు కళాశాలకు చేరుకుంది. బాణ సంచాతో, రాజస్థాన్ బ్యాండ్ మేళంతో పట్టణంలో ఎన్నారై విద్యార్థులు, అధ్యాపకులు సందడి చేశారు. ఈసందర్భంగా ఎన్నారై విద్యాసంస్థల సి ఇ ఒ, సిహెచ్. ఉమామహేశ్వర్రావు మీడియాతో మాట్లాడుతు తెనాలి పట్టణంలో ప్రధమంగా నిలిచిన తమ విద్యాప్రగతిని వివరించారు. జూనియర్ ఇంటర్ ఎమ్పీసి, బైపిసి విభాగాల్లో టౌన్ ఫస్ట్ తమ విద్యార్థులు సాధించారని అన్నారు. సీనియర్ ఇంటర్ లో కూడా ఎన్నారై తన స్థానం సుస్థిరం చేసుకుందన్నారు. ర్యాలీలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవాసవిమాత సన్నిధానంలో విశ్వశాంతి మహాయజ్ఞం



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** పరాభవ నామసంవత్సరంలో సర్వులకు భగవదనుగ్రహం లభించాలన్న సంకల్పంతో చేపట్టిన విశ్వశాంతి మహాయజ్ఞం ద్వారా అమ్మవారికి, లోకేశ్వరుడైన శివపరమాత్మకు విశేష అభిషేక పూజలు నిర్వహించారు. స్థానిక బోస్ రోడ్ లోని శ్రీవాసవీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో, చైత్రబహుళ అమావాశ్య తిథిని, పురస్కరించుకుని, శుక్రవారం హనుమద్ భక్తులు, వుప్పల వరదరాజులు పర్యవేక్షణలో, విశ్వశాంతి మహాయజ్ఞ క్రతువును భక్తి మీర విశేషంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ వాసవీమాతకు, శ్రీ నగరేశ్వర స్వామివారికి విశేష అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు శైవాగమ రీతిన, జగదంబా, వారాహీ సహితభువనేశ్వరీ, సుదర్శన, రుద్రహోమములు, విశేష పూర్ణాహుతితో ఘనంగా ముగిసాయి. పరమేశ్వర ప్రీతిగా, లింగాకృత దీపోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి హనుమద్ భక్తులు వుప్పల వరదరాజులు మాట్లాడుతు పరాభవ నామ సంవత్సరంలో ప్రకృతి పరంగా, అనేక ఉత్పాతాల వల్ల, దేశసరిహద్దులలో, యుద్ధ భయాలు, ఎలాంటివైపరిత్యాల నైనా ఎదుర్కొనే శక్తి, యుక్తులు ప్రజలకు లభించాలని, లోక కల్యాణం కోసం విశ్వశాంతి యజ్ఞం నిర్వహించామన్నారు. సమాజంలో అందరూ బాగుండాలని, అమ్మ ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పలువులు ఆధ్యాత్మిక చింతనా పరులు పాల్గొన్నారు.

## పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావుకు ఘన సన్మానం



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** తెలుగుదేశం పార్టీలో అత్యున్నతమైన పొలిట్ బ్యూరో సభ్యుడిగా మంగళగిరికి చెందిన గుత్తికొండ ధనుంజయరావు నియామకాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం శుక్రవారం ఘనంగా సన్మానించింది.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జి.వి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళగిరిలోని దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలో గల శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి ఆలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో ధనుంజయరావును శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జి.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకే అంకితభావంతో సేవలు అందిస్తూ, చేనేత వర్గ నాయకుడిగా దశాబ్దాలపాటు కృషి చేసిన ధనుంజయరావును పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎంపిక చేయడం గర్వకారణమన్నారు. పద్మశాలి వర్గానికి ఈ స్థాయి గౌరవాన్ని కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఇక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పంచుమర్తి అనురాధ, డాక్టర్ సింగరి సంజీవ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా వానపల్లి గాయత్రి ఫణి కుమారి నియామకాలను కూడా పద్మశాలి సమాజం హర్షం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వుడతా శ్రీనివాసరావు, కోశాధికారి తిరువీధుల కిరణ్, కార్యనిర్వాహక కార్యదర్శి వానపల్లి త్రిమూర్తులు, కారంపూడి అంకమ్మరావు, మహిళా ఉపాధ్యక్షురాలు నారాయణ రమాదేవి, సహాయ కార్యదర్శి సంగాబత్తుల గంగాభవాని, గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు జొన్నాదుల బాలకృష్ణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరాధన గురుపూజ మహోత్సవాలు పకడ్బందీగా నిర్వహించండి

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి : ఆర్డీవో చంద్రమోహన్



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురుపూజ మహోత్సవ వేడుకలు ఈనెల అనగా 23 వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుగుతున్న వేడుకలను పురస్కరించుకుని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఆర్డీవో చంద్రమోహన్ అధ్యక్షతన అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్త సమూహం విచ్చేస్తున్న అతి పెద్ద ఉత్సవం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వామివారిని సకాలంలో దర్శనం చేసుకుని తృప్తిగా తిరిగి ఇంటికి వెళ్లేటువంటి ఏర్పాట్లను మనం చేయాలని దానికి సంబంధించినటువంటి విధివిధానాలను అధికారులకు ఆయన వివరించారు ప్రధానంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ రవాణా శాఖ వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీరాజ్ శాఖ విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పనులను సమీక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన సూచించారు ఇప్పుడు ఉన్నది వేసవికాలం కనుక వేసవి విడిదిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు త్రాగునీరు సౌకర్యం మజ్జిగ పంపిణి కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అలాగే క్యూలైన్లు పకడ్బందీగా ఏర్పాటు చేసి ఎక్కడ తొక్కిసలాట జరగకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలాగా ఏర్పాట్లు చేయాలని అలాగే వైద్యశాఖ సిబ్బంది వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి భక్తులకు వైద్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు ముఖ్యంగా రవాణా వ్యవస్థ పకడ్బందీగా ఉండాలని మహిళలు ఉచిత బస్సు ప్రయాణం కనుక ఎక్కువ శాతం వచ్చే అవకాశం ఉంది కనుక గత ఏడాది కన్నా ఈ ఏడాది బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన సూచించారు మరి ముఖ్యంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారు తమ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తుని ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యత కలగకుండా అలాగే జేబు దొంగల బెడద నుండి రక్షణ కల్పించేలాగా ప్రతి పాయింట్ లో పోలీస్ సిబ్బందిని నియమించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని వారికి సూచించారు అలాగే అగ్నిమాపక సిబ్బందితో మాట్లాడి ప్రమాదం జరగకుండా ముందుగా రెండు అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేయాలని తెలిపారు అలాగే దూరప్రాంతాలను తెచ్చే భక్తులకు నీటి సౌకర్యంతో పాటు బయో టాయిలెట్స్ ను ఏర్పాటుచేసి భక్తులకు అనుకూలంగా తగు జాగ్రత్తలు చెప్పటాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఎంపీడీవో రామచంద్ర రెడ్డి తాసిల్దార్ కార్తీక్ సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి మైదుకూరు ఆర్టిసి డిఎం విద్యుత్ శాఖ డిఇ కులయప్ప ఎ ఇ రవిశంకర్ పి ఆర్ డి ఈ మధుసూదన్ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతి సోదరుడు సంపత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి వెంకటసుబ్బయ్య ఫైర్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గుంటూరు విద్యానగర్‌లోని స్టెమ్ స్కూల్ మరియు శ్యామలనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్లలో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదం ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితంగా బయటకు వచ్చే విధానం వివరించబడ్డాయి. భవనంలోని తరగతి గదుల నుంచి సేఫ్ అసెంబ్లీ పాయింట్ వరకు క్రమబద్ధమైన, సురక్షితమైన ఎవాక్యుయేషన్ ప్రక్రియఅగ్నిమాపక శాఖ చేరుకోవడానికి ముందే అగ్నిని నియంత్రించే విధానాలుగాయపడిన విద్యార్థులను సురక్షితంగా అసెంబ్లీ పాయింట్‌కు తరలించే క్రమం ఈ మాక్ డ్రిల్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు అగ్ని ప్రమాదాలపై అవగాహన పొందారు. స్టెమ్ స్కూల్ కరస్పాండెంట్ కొచ్చర్ల జ్యోతి రాజు, శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్ కరస్పాండెంట్ ఎన్. దుర్గా రఘురాం, రీజినల్ ఫైర్ ఆఫీసర్ ఎం.ఏ.క్యూ. జిలాని, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కావూరి కృష్ణారెడ్డి, వారి సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా పాఠశాలల్లో అగ్ని సురక్షా ప్రాముఖ్యతను మరింత బలోపేతం చేయడం లక్ష్యం అన్నారు.

## బీసీ మహిళా ఎమ్మెల్యే గళ్లా మాధవిని అవమానిస్తున్న అంబటి రాంబాబు

- దొంగ నిరాహార దీక్ష వెంటనే విరమించుకోవాలి: గుంటూరు పశ్చిమ టీడీపీ నేతల తీవ్ర ఆగ్రహం



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా బీసీ మహిళా శాసనసభ్యురాలు గళ్లా మాధవిని నియమించటాన్ని ఓర్చుకోలేని వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు శనివారం కలెక్టరేట్ ఎదుట 12 గంటల నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించడం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, మరియు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో దాసరి జ్యోతి, మహమ్మద్ రఫీ, పరుచూరి సంజీవరావు, మేళం సైదయ్య , బీడింగ్ సుభాని, నీలం ప్రసాద్, గుర్రం ప్రసాద్, గంటా మౌళిక, ముత్తినేని శివలీల, కొమ్మినేని కోటేశ్వరరావు, చెంబేటి మణికుమారీ, సుధీర్, ఉదయ్ భాను లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కనపర్తి మాట్లాడుతూ ముఖ్యంగా బీసీ మహిళా ఎమ్మెల్యే గళ్లా మాధవిని లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించిన ఆమెను పార్టీ అత్యున్నత కమిటీ అయిన పొలిట్ బ్యూరోలోకి తీసుకోవడం పూర్తిగా పార్టీ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ఒక రజక మహిళకు ఇంత పెద్ద గౌరవం దక్కడం అంబటి రాంబాబుకు ఎందుకంత కడుపులో మంటగా మారిందని ప్రశ్నించారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని ఎమ్మెల్యేలు, మంత్రులుగా నియమించిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. 2019లో చిలకలూరిపేటలో విడదల రజినిని ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అప్పట్లో సీనియర్లను పక్కనబెట్టి తీసుకున్న నిర్ణయాలు సరైనవైతే, ఇప్పుడు గళ్లా మాధవి గారికి ఇచ్చిన పదవి ఎలా తప్పు అవుతుందని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటిపై దాడికి తెగబడ్డ జోగి రమేష్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.

అంబటి రాంబాబు గతంలో చేసిన చర్యలను కూడా తీవ్రంగా విమర్శించారు. దాడులు, వివాదాస్పద వ్యాఖ్యలు, చట్ట విరుద్ధ చర్యలు చేసిన వ్యక్తి ఈరోజు నైతికత గురించి మాట్లాడటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. పోలీస్ స్టేషన్లలో జరిగిన దౌర్జన్యాలు, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు వంటి ఘటనలను ప్రజలు మర్చిపోలేదని గుర్తుచేశారు.

ప్రజా సమస్యలపై పోరాడాల్సిన నాయకుడు, ఇతర పార్టీ అంతర్గత నిర్ణయాలపై నిరాహార దీక్ష చేయడం రాజకీయ దివాళా తీయడమేనని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు వ్యతిరేకంగా, బీసీ వర్గాల అభివృద్ధికి వ్యతిరేకంగా ఈ విధమైన చర్యలు తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు.

ఇటీవల పార్లమెంట్‌లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోద దశలో ఉన్న ఈ సమయంలో, మహిళలను అవమానించే విధంగా అంబటి రాంబాబు వ్యవహరించడం మరింత దురదృష్టకరమని తెలిపారు. గతంలో కూడా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చరిత్ర ఆయనకు ఉందని గుర్తు చేశారు.

గళ్లా మాధవి నియోజకవర్గంలో ప్రతి రోజు ప్రజల మధ్య తిరుగుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. అలాంటి నాయకురాలిపై ఈ విధంగా వ్యక్తిగతంగా దాడి చేయడం రాజకీయ అసూయకు నిదర్శనమని పేర్కొన్నారు.

అంబటి రాంబాబు ప్రకటించిన నిరాహార దీక్షను వెంటనే ఉపసంహరించుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల మహిళలకు ఇచ్చే గౌరవాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ప్రజలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.

చివరగా, ప్రజా సమస్యలపై పోరాడటానికి సిద్ధంగా ఉంటే ముందుకు రావాలని, లేకపోతే ఇలాంటి తప్పుడు అంశాలతో నిరాహారదీక్షలని నాటకాలు ఆడి నవ్వులపాలవ్వకూడదని వారు సూచించారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం



- ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపు
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు (జర్నలిస్ట్ ఫైల్):** ఏప్రిల్ 18న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారి నిడదవోలు పర్యటనకు వస్తుండటంతో సంబంధించి ఏర్పాట్లు మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో యుద్ధప్రతిపాదికన జరుగుతున్నాయి. స్వయంగా మంత్రి దుర్గేష్ క్షేత్రస్థాయిలో పర్యటించి, పనుల పురోగతిని నిశితంగా పర్యవేక్షించారు.

మంత్రి దుర్గేష్ స్థానిక జిల్లా యంత్రాంగంతో కలిసి మాలకోడు చెరువు, సభా ప్రాంగణం, ఎస్ టి పి ప్లాంట్, హెలిప్యాడ్ మరియు ఇతర కీలక ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.

తొలుత మాలకోడు చెరువు సమీపంలోని ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. సభాస్థలికి వెళ్లే రహదారుల మరమ్మత్తులు మరియు నూతన రోడ్ల నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సభకు భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ మరియు పార్కింగ్ వంటి సౌకర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్.టి.పి ప్లాంట్ మరియు హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేసి, ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

## రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రవర్తనపై బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ తాడువాయి రామకృష్ణ తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో ఎలా ప్రవర్తించాలో తెలియని విధంగా ఆయన వ్యవహరించారని, సభ్య సమాజం సిగ్గుపడేలా మాట్లాడారని ఆరోపించారు. శుక్రవారం పార్లమెంట్‌లో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు 140 కోట్ల ప్రజలను అవమానించేలా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, దేశ ఆర్మీపై కూడా విమర్శలు చేయడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎప్పటికప్పుడు దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగానే ఉంటోందని రామకృష్ణ విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరించడం, డీలిమిటేషన్ ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నాలు చేయడం ద్వారా ఆ పార్టీ అసలు స్వరూపం బయటపడిందన్నారు. మహిళల సాధికారతకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ నాయకత్వంపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో జరిగిన పలు రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ విధానాలు దేశ ప్రగతికి అడ్డంకిగా మారాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పతనం మరింత వేగవంతమవుతోందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి, ముఖ్యంగా బీసీ వర్గాల ప్రగతి మరియు మహిళల రాజకీయ సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నిర్ణయాలను ప్రజలు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా బిల్లును ప్రవేశపెట్టడం చారిత్రాత్మక ఘట్టమని, ఆ కీర్తి బీజేపీ, ఎన్‌డీఏ ప్రభుత్వానికే చెందుతుందని తాడువాయి రామకృష్ణ తెలిపారు.

## తమిళనాడు బీజేపీ ఎన్నికల కార్యచరణపై హరిహరన్ రాజాజీ సమీక్ష



**తమిళనాడు, (జర్నలిస్ట్ ఫైల్):** తమిళనాడు బీజేపీ రాజకీయాల్లో ప్రముఖ నేత, మాజీ ఎమ్మెల్యే, మాజీ జాతీయ కార్యదర్శి హరిహరన్ రాజాజీను శుక్రవారం శివగంగ జిల్లా కారైకుడిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తిరుపత్తూర్ విధానసభ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కొక్కెర శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై రాజాజీ నుంచి కీలక సూచనలు స్వీకరించినట్లు వెల్లడించారు. ఆయనకు ఉన్న విస్తృత రాజకీయ అనుభవం తమకు మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. రాజాజీ కుటుంబం తరతరాలుగా 1940 నుంచి స్వయం సేవక్ కుటుంబంగా కొనసాగుతుండటం విశేషమని తెలిపారు. సమావేశంలో భాగంగా రాజాజీని దుశ్శాలువతో సత్కరించి, "నలుగురు దేవారం పారాయణ" (తమిళ్) పుస్తకాన్ని అందజేసినట్లు చెప్పారు. భవిష్యత్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి భేటీలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయని కొక్కెర శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా మాచర్ల బుజ్జి ఎంపిక

**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ ఐదవ మహాసభ విజయవాడలో నిర్వహించగా, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కీలక తీర్మానాలు ఆమోదించారు. హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం తెలుగు గంగా ప్రాజెక్టు, విజయవాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని పేర్కొన్న నేపథ్యంలో, రాష్ట్రంలోని అన్ని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని మహాసభలో నిర్ణయించారు. అనంతరం చైర్మన్ ఏవి నాగేశ్వరరావు అధ్యక్షతన స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీని ప్రకటించగా, వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జిని జేఏసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ఎంపిక చేశారు. ఈ నియామకంపై ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్యమిత్రులు భాస్కర్, హుస్సేన్, ఆదిలక్ష్మి, శేషగిరి, శ్రీధర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీ కార్యాలయ గ్రీవెన్స్‌అర్జీదారులకు భరోసా : ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** అర్జీదారుడి సమస్య చిన్నదైనా పెద్దదైనా ఓ భరోసా లభించేలా గ్రీవెన్స్ సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

స్థానిక రామలింగేశ్వర పేటలోని నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలొ శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లొ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అర్జీదారులనుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతు గ్రీవెన్స్ ద్వారా ప్రజల నుండి, వ్యక్తిగత సమస్యలు, సామాజిక సమస్యలు, ఆర్ధిక పరమైన ఇబ్బందులతొ వచ్చిన అర్జీలు పరిశీలించామన్నారు. సమస్య చిన్నదైనా, పెద్దదైనా అర్జీదారుడికి ఓ బరోసా కల్పిస్తున్నామని అన్నారు. సమస్య ప్రాధాన్యతను గుర్తించి, కూటమి పాలకుల దృష్టికి తీసుకు వెళ్ళే క్రమంలొ, అర్జీతోపాటు, తమ ద్వారా ఓ లెటర్ జత చేస్తున్నట్లు వివరించారు. తమ స్థాయిలొ పరిష్కరించే వ్యక్తిగత సమస్యలను తగు రీతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలొ పట్టణ టిడిపి అద్యక్షులు మహ్మద్ కుద్దూస్, జొన్నాదుల మహేష్, కేసన కోటేశ్వరరావు, వసంతం అశోకవర్ధన, మల్లవరపు విజయ్, శాఖమూరి చిన్న, వేమూరి శేషగిరిరావు, ముళ్ళపూడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల స్వయంప్రతిపత్తిపై విశ్వ హిందూ పరిషత్ అవగాహన సదస్సు

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** హిందూ దేవాలయాల స్వయంప్రతిపత్తి సాధన లక్ష్యంగా విశ్వహిందూ పరిషత్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సు ఈ నెల 19న ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు లక్ష్మీపురం 2వ లైన్‌లోని త్యాగరాజ సాంస్కృతిక సంఘం భవనంలో జరుగుతుందని వెల్లడించారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా హిందూ దేవాలయాల నిర్వహణలో పూర్తి స్వయం ప్రతిపత్తి లభించలేదని, ప్రభుత్వ జోక్యం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 12, 25, 26లకు విరుద్ధమని నిర్వాహకులు పేర్కొన్నారు. దేవాలయాల నిర్వహణలో రాజకీయ జోక్యం పెరుగుతుండటం, ట్రస్ట్ బోర్డులు, ఉద్యోగాలలో అన్యమతస్థుల ప్రవేశం, ఆలయాల ఆదాయాల దుర్వినియోగం, భూముల ఆక్రమణ వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి విముక్తం చేసి స్వయం ప్రతిపత్తి కల్పించాలనే లక్ష్యంతో విశ్వ హిందూ పరిషత్ జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా గతంలో విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించడంతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలలో దేవాలయాల పరిస్థితిపై అధ్యయనం చేసి నిపుణులతో చర్చల అనంతరం ఒక నమూనా ముసాయిదా చట్టాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సమర్పించినట్లు తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు వివరించారు. ఈ సదస్సులో జిల్లాలోని ప్రముఖులు, భక్తులు పాల్గొని తమ సూచనలు, సలహాలు అందించాలని కోరారు. హిందూ దేవాలయాల స్వయంప్రతిపత్తి కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## సంచార జాతుల అభివృద్ధిపై బీజేపీ-ఎన్డీఏ ప్రత్యేక శ్రద్ధ




**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్):** సంచార జాతుల విముక్తి, సామాజికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని డీఎన్టీ బోర్డు సభ్యులు ప్రవీణ్ గుగే, భరత్ భాయ్ పాట్నీ తెలిపారు. బ్రిటీష్ కాలం నాటి 'నేరపూరిత ముద్ర'ను చెరిపివేసి, వారిని సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంపై కేంద్రం కట్టుబడి ఉందన్నారు.

విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 80 లక్షల మంది సంచార జాతుల అభివృద్ధికి 'సీడ్' పథకం కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో డీఎన్టీ సర్టిఫికెట్ల జారీ ఆలస్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్ మోడల్‌ను రాష్ట్రంలో అమలు చేసి, జిల్లా కలెక్టర్ల ద్వారా సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇదాతే కమిషన్ గుర్తించిన అన్ని కులాలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో ప్రత్యేక డీఎన్టీ అభివృద్ధి బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను కేవలం పత్రాలకే పరిమితం చేయకుండా, భూములను తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చించనున్నట్లు తెలిపారు.

సంచార జాతుల కోసం ప్రత్యేకంగా 'విముక్త దినోత్సవం' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వారి హక్కుల పరిరక్షణకు బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అండగా నిలుస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్, ఎన్‌టిడిఎన్‌టిడిటీ మాజీ కన్వీనర్ అరబోలు చంద్రశేఖర్, నాయకులు అన్నపురెడ్డి వెంకట్, గోరంట్ల శ్రీనివాస్, బీజేపీ స్టేట్ మీడియా ఇంచార్జి కిలారు దిలీప్, ఓబీసీ కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జి తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్, ఓబీసీ స్టేట్ సెక్రటరీ శివాలలిత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణం రిలీవ్ చేయాలి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** గత ఏడాది బదిలీ అయినప్పటికీ రిలీవర్ లేక పాత పాఠశాలల్లోనే కొనసాగుతున్న ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేసి, వారు బదిలీ పొందిన పాఠశాలల్లో చేరేలా ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. షరీఫ్ ప్రభుత్వాన్ని కోరారు. 2025 జూన్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులు సబ్స్టిట్యూట్ లేకపోవడంతో ఇప్పటికీ పాత పాఠశాలల్లోనే పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో సబ్స్టిట్యూట్ లేకుండా రిలీవ్ చేయరాదనే ఉత్తర్వుల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 23 నాటికి సంబంధిత ఉపాధ్యాయులను కొత్త పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన బదిలీలు, పదోన్నతులపై స్పష్టత ఇవ్వాలని కోరారు. విద్యార్థుల అసెస్మెంట్ బుక్స్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని సూచించారు. అలాగే ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక తరగతులు కొనసాగించరాదని డిమాండ్ చేశారు.

## వేసవిలో చలివేంద్రం సేవ పెద్దమనసుతో నిర్వహించండి : ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** సమాజం పట్ల బాద్యతగా సేవకార్యక్రమాలు నిర్వహించాలని, చిన్న సేవ అయినా పెద్దమనసుతో చేయాలని, తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. స్థానిక శివాజీచౌక్ సమీపంలోగల, జామీయా మశీద్ వద్ద, టిడిపి మైనార్టీ నాయకులు నశీమ్ మిత్రమండలి ఏర్పాటు చేసిన, వేసవి చలివేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. చిలివేంద్రం ప్రారంభ సందర్భంగా ద్రాక్ష రసాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు వేసవి కాలంలొ ఓకార్యాచరణగా, తెలుగుదేశం మైనార్టీ నాయకులు చలివేంద్రం ఏర్పాటు చేయడం ముదావహమని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విధానం ప్రజలకు మెరుగైన సేవ చేయడమన్న విషయాన్ని మరువ రాదన్నారు. చేసే సేవ చిన్నదైనా, పెద్దమనసుతో చేయాలన్నారు. కార్యక్రమంలొ పట్టణ టిడిపి అద్యక్షులు మహ్మద్ కుద్దూస్, అక్కిశెట్టి వెంకటేశ్రరావు, నశీం, సురేంద్ర, శ్రీనివాసరావు,అడుసుమల్లి వెంకటేశ్వ్రరావు, డాక్టర్ శేషగిరిరావు, కుదరవల్లి శ్రీనివాసరావు తదితర మైనార్టీ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో సేవల విస్తరణ



- సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణ

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్)లో 73వ వారం 'మీకోసం మేము' పేషంట్--డాక్టర్ ఇంటరాక్షన్ కార్యక్రమం సందర్భంగా ఆసుపత్రి పురోగతి, అందిస్తున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణ వివరాలు వెల్లడించారు.

18.2 ఎకరాల విస్తీర్ణంలో 1600 పడకల సామర్థ్యంతో ఏర్పాటైన ఈ ఆసుపత్రి పేద రోగులకు ఆశాదీపంగా నిలుస్తోందని తెలిపారు. అత్యవసర విభాగం 24 గంటలు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.

తల్లి--శు సంరక్షణ కోసం అత్యాధునిక సదుపాయాలతో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగుల కోసం స్ట్రెచర్లు, వీల్‌చైర్ల సంఖ్యను పెంచి సేవలను విస్తరించామని తెలిపారు. సుమారు 100 కోట్ల వ్యయంతో మాతా-శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, ప్రభుత్వం 30 కోట్ల రూపాయల సహాయం అందించినట్లు వెల్లడించారు.

రోగుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ అంకితభావంతో సేవలు అందిస్తున్నామని, ఉన్నత ప్రమాణాలతో వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రెండు రోజుల్లో ఎంఆర్ఐ స్కాన్ సేవలు ప్రారంభం కానున్నాయని, అత్యవసరత ఆధారంగా ప్రాధాన్యత ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.

ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా రోగులు, వారి బంధువులు సహకరించాలని సూచించారు. క్యాన్సర్, హెచ్ఐవీ బాధిత పేదలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ఎంసిహెచ్ బ్లాక్‌లో డాక్టర్ కానూరు రామచంద్రరావు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

ఇవీఎఫ్ సేవలను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శస్త్రచికిత్సలను కోత లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. ఐసీయూలో ఉన్న రోగుల వద్దకు ఒకరికి మాత్రమే అనుమతి ఇస్తున్నామని, సంక్రమణలు నివారించేందుకు ఈ నియమాన్ని పాటించాలని కోరారు.

## వినికిడి లోపం ఉన్న వారికి అత్యాధునిక పరికరాలతో ఉన్నత వైద్యం










- జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో బెరా, ఇంపిడెన్స్, ప్యూర్ టోన్, ఆడియో మెట్రీ పరికరాల సిద్ధం
- సౌండ్ ప్రూఫ్ రూములు కూడా.. సులువుగా వైకల్య నిర్ధారణ పరీక్షలు
- మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి నివేదించిన డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** వినికిడి లోపం కలిగిన వారికి అత్యంత ఉన్నత వైద్యాన్ని కూటమి ప్రభుత్వం చేరువ చేస్తోంది. బెరా ( బ్రెయిన్ స్టెమ్ ఏవోక్డ్ రెస్పాన్స్ ఆడియో మెట్రీ), ఇంపిడెన్స్ ఆడియో మెట్రీ, ప్యూర్ టోన్ ఆడియో మెట్రీ పరికరాలను అవసరమైన జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో సమకూరుస్తోంది. వినికిడి లోపం కలిగిన వారికి ఉన్నత వైద్యాన్ని అందించాలంటే ఈ మూడు రకాల పరికరాలు ఉండాలి. అయితే కొన్ని అసుపత్రుల్లో ఒకటి ఉంటే మరొకటి లేదు. మరికొన్నిచోట్ల అసలు లేవు. దీనివల్ల వినికిడి లోపం కలిగిన వారు ఉన్నత వైద్యం కోసం బోధనాసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలోని పరిస్థితులపై అధ్యయనం చేసి, రోగుల అవసరాల మేరకు పరికరాలను ఆసుపత్రుల్లో సమకూర్చేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే సుమారు రూ. 20 కోట్లతో బెరా, ఇంపిడెన్స్, ప్యూరోటోన్ ఆడియో మెట్రీ పరికరాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా ఆసుపత్రుల్లో సమకూరుస్తున్నారు అలాగే ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో సౌండ్ ప్రూఫ్ రూములను సైతం సిద్ధం చేస్తున్నారు. రోగులకు ఆసుపత్రుల్లో వీటిని అందుబాటులోనికి తెచ్చేందుకు తీసుకుంటున్న చర్యలపై డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు నివేదించారు. వీటిని ఆసుపత్రుల్లో అందుబాటులోనికి తెచ్చే పనులు 80% వరకు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని మరో నెలలోగా సిద్ధంచేస్తామని వారు మంత్రికి వివరించారు. సదరం కింద జరిగే వైకల్య నిర్ధారణ పరీక్షలకు ఈ పరికరాలు బాగా ఉపయోగపడనున్నాయి. బాధితుల వినికిడి లోపాన్ని సూక్ష్మస్థాయిలో గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేసేందుకు వీలవుతుంది

**8 ఆసుపత్రుల్లో తొలిసారిగా మూడు పరికరాలు సిద్ధం! :** తెనాలి జిల్లా ఆసుపత్రి, నర్సీపట్నం (అనకాపల్లి జిల్లా), పాలకొండ (మన్యం), డోన్ (నంద్యాల), కందుకూరు (ప్రకాశం), కావలి (నెల్లూరు జిల్లా), చీపురుపల్లి (విజయనగరం), నర్సాపురం (పశ్చిమగోదావరి)లోని ఏరియా అసుపత్రుల్లో బెరా, ఇంపిడెన్స్, ప్యూర్ టోన్ ఆడియో మెట్రీ పరికరాలను అమర్చారు.

**5 జిల్లా ఆసుపత్రులు, 34 ఏరియా ఆసుపత్రుల్లో రెండు పరికరాల చొప్పున!! :** అనకాపల్లి, ప్రొద్దుటూరు, చిత్తూరు, ఆత్మకూరు, తణుకు జిల్లా ఆసుపత్రుల్లో బెరా, ప్యూర్ టోన్ ఆడియో మెట్రీ పరికరాలను అమర్చారు. అలాగే కుప్పం, ధర్మవరం ఏరియా ఆసుపత్రులు, జంగారెడ్డిగూడెం, అమలాపురం, చిలకలూరిపేట, శ్రీకాళహస్తి, అరకు, చింతపల్లి, రంపచోడవరం, చింతలపూడి, రామచంద్రాపురం, ఎస్ కోట, ఇతర ఏరియా ఆసుపత్రుల్లో తొలిసారిగా బెరా, ప్యూర్ టోన్ ఆడియోమెట్రీ పరికరాలను అందుబాటులోనికి తెచ్చారు.

**6 జిల్లా ఆసుపత్రులు, కొన్ని ఏరియా ఆసుపత్రులకు ఇంపిడెన్స్ ఆడియో మెట్రీ పరికరాలు!:** తెనాలి, అనకాపల్లి, చిత్తూరు, ప్రొద్దుటూరు, తణుకు, ఆత్మకూరు జిల్లా ఆసుపత్రులకు ఇంపిడెన్స్ ఆడియోమెట్రీ పరికరాలను అమర్చేశారు. ఇవికాకుండా. రాయచోటి, పుంగనూరు, నగరి, జమ్మలమడుగు, సాలూరు, గిద్దలూరు, కదిరి, ఇతర అసుపత్రులకు ఇంపిడెన్సీ ఆడియో మెట్రీ పరికరాలు వెళ్లాయి.

**10 ఆసుపత్రుల్లో సౌండ్ ప్రూఫ్ రూములు! :** తెనాలి జిల్లా ఆసుపత్రి, పాలకొండ, గజపతినగరం, నరసాపురం, పాలకొల్లు, కందుకూరు, బనగానపల్లి, డోన్, కావలి, నర్సీపట్న ఏరియా ఆసుపత్రుల్లో కొత్తగా సౌండ్ ప్రూఫ్ రూములను సిద్ధంచేశారు. వీటి ద్వారా సదరం వైద్య శిబిరాల ద్వారా వినికిడి లోపం కలిగిన వారిని గుర్తించడం మరింత సులువు అవుతుంది.

**పరికరాల వల్ల ఉపయోగాలిలా.. :** – బెరా పరికరం ద్వారా వినికిడి లోపంతో పుట్టిన శిశువులకు సమస్య ఏ స్థాయిలో ఉందో గుర్తించేందుకు వీలవుతుంది. సమస్య సూక్ష్మస్థాయిలో ఏ స్థాయిలో ఉన్నప్పటికీ బెరా పరికరం ద్వారా గుర్తిస్తారు చెవుల్లో అంతర్గతంగా కణితులు ఉన్నట్లయితే బెరా పరికరం ద్వారా తెలుసుకుంటారు. రెండు చెవులను ఒకేసారి పరీక్షించేందుకు కూడా వీలవుతుంది. నొప్పి లేకుండా సురక్షిత విధానంలో ఈ పరీక్ష ఉంటుంది. ఆడియోమెట్రీ పరికరం ద్వారా నరాల బలహీనత కారణంగా చెవి సమస్య వచ్చిందా? చెవిలో ఇన్ఫెక్షన్ ఉందా? లేదా? అన్న దాశీతో పాటు ఇతర పరీక్షలు చేస్తారు.

ఇంపిడెన్స్ ఆడియోమెట్రీ పరికరం ద్వారా చెవుల మధ్య భాగంలో ఉండే ఫ్లూయిడ్స్, ఇన్ఫెక్షన్లు, కర్ణభేరి కదలికలు, ఒత్తిడి, పనితీరులో ఉన్న సమస్యలను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తారు. బెరా మిషన్ ఖరీదు రూ. 12,28,500, ఇంపిడెన్స్ ఆడియో మెట్రీ ఖరీదు రూ. 8,76,750 ప్యూర్టోన్ ఆడియో మెట్రీ పరికరం ఖరీదు రూ. 7,14,090 వరకు ఉంది. సౌండ్ ప్రూఫ్ గది ఏర్పాటుకు రూ. 6,42,000 ఖర్చు పెడుతున్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467